అందరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ప్రజలకు కంటి సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేశామని కంటి వెలుగు క్వాలిటీ అధికారి డాక్టర్ రాకేష్ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో 10 వ రోజు జరుగుతున్న కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమ స్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహిం చి అద్దాలు,మందులు అందించడం గొప్ప విషయం అన్నారు.ఎక్కువగా కంటి సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్ చేసి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు.అందరు కంటి చూపు మెరుగు పడేందుకు కంటి పరీక్షలు చేసు కోవాలని సూచించారు. కంటి వెలుగు డాక్టర్ కిరణ్ కుమారి, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఏఎన్ఎం లక్ష్మీహెల్త్ అసిస్టెంట్ రాములు, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, వైద్య సహా యకులు సాయిలు, జ్యోతి, ఆశా కార్యకర్తలు శారద, రాజకళ, సునంద, భాగ్యలక్ష్మి, యాదమ్మ, వినో ద తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డీఐపై చర్యలు తీసుకోవాలి

అక్కన్నపేట ఎంపీటీసీ పెసరి సాంబరాజు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో రైతుల భూముల్లో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రెవెన్యూ డీఐ అజీమ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అక్కన్నపేట ఎంపీటీసీ పెసరి సాంబరాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ రైతుల భూముల కొలతలు, సర్వేల విషయంలో అలసత్వం వహిస్తూ రెవెన్యూ డీఐ అజీమ్ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని రైతులు తనకు వివరించారని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఫోన్ చేస్తే ఆయన పరుష పదజాలంతో మాట్లాడడం బాధాకరమన్నారు. వెంటనే రెవెన్యూ డీఐపై చర్యలు తీసుకోవాలన్నారు.

వనదుర్గా మాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ -పాపన్నపేట

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజు సోమవారం ఏడుపాయల వన దుర్గా మాత అమ్మవారిని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఎస్.బాలాగౌడ్, ఈఓ సారా శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏడుపాయల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు, సూచనలు ఇచ్చారు. జడ్పి సీఈఓ శైలేశ్,ఆర్డీఓ సాయి రామ్, మిషన్ భగీరధ అధికారి కమలాకర్,ఫిషరీస్ ఎడి రజిని ఉన్నారు.

157 మందికి కంటి వెలుగు పరీక్షలు

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 157 మంది కి కంటి పరీక్షలు చేశామని వైద్య అధికారి రాధా కిషన్ తెలిపారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం 157 మందికి కంటి పరీక్షలు చేశారు. మంగళవారం గ్రామంలో కంటి శిబిరం పూర్తి అవుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా పరీక్షలు చేసుకొని వారు ఉంటే పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరానికి ఎదగాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరానికి ఎదగాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ఆటల పోటీలలో గెలుపోటములు సహజమన్నారు. సోమవారం అల్వాల-చెప్యాల సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరయ్యారు. ఎంపీపీ గజ్జల సాయిలు, డీసీసీ బీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచులు బాల నరసింహులు, కిష్టయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు సూకరి లింగం, ఆర్సిఓ నిర్మల, పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సుజాత తో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు శ్రీకాంత్ రెడ్డి, అమర్ ,బిజెపి జిల్లా నాయకులు బిక్షపతి, కొండి స్వామి పాల్గొన్నారు.

గోమాతకు సీమంతం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో మన్నె వారి జలాల్పూర్ గ్రామ శివారులో శ్రీ కాళీమాత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాలలో సోమవారం మహిళా అధ్యక్షురాలు ముక్తాబై ఆధ్వర్యంలో గోమాతకు సీమంతం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నర్సాపూర్ అనాథాశ్రమం నిర్వాహకురాలు అపర్ణ పరజ్ఞానంద్ మహారాజ్, శ్రీ కాళీ మాత సేవ ట్రస్టు సభ్యులు హాజరయ్యారు.

అల్ఫోర్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నడిపిస్తున్న అల్ఫోర్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా హోర్డింగ్‌లు కరపత్రాలతో ప్రచారం చేస్తూ అమాయకులైన తల్లితండ్రులను మోసం చేస్తున్నారన్నారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి హోర్డింగ్‌లను తొలిగించాలని డిమాండ్ చేశారు.

తీరని ధరణి పాట్లు

- ఒకరి భూములు ఒకరికి పట్టా
- పట్టాదారునికి తెల్వకుండా మార్పిడి
- సరిచేయమని కోరితే ధరణి పేర తిప్పడం
- నిషేధిత జాబితాలో పట్టా భూములు
- అసైన్డ్ భూముల్ని పౌతీ చేయడానికీ తిప్పకుంటుండ్రు
- ప్రజావాణిలో వారంవారం ఫిర్యాదులు
- వేరిఫైడ్ అని రాయడమే.. క్షేత్ర స్థాయిలో నో పరిష్కారం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ధరణి పాట్లు అన్నీ ఇన్ని కావు. ధరణీ వచ్చాక భూ సమస్యలు పెరిగాయి. ఒకరి పేరిట ఒకరి భూమి ఎక్కియడం, పట్టాదారులకు తెల్వకుండానే విక్రయించినట్లు పత్రాల సృష్టి. పేదలకిచ్చిన భూముల్ని నిషేదిత జాబితాలో చేర్చడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పౌతీ చేయడానికీ తిప్పుకుంటున్నారు. ధరణీ పోర్టర్ సాంకేతిక సమస్యల్ని ఆసరా చేసుకుని రైతుల్ని అధికారులు తిప్పు కుంటున్నారు. ప్రతి వారం ప్రజావాణిలో పిర్యాదు చేసినా స్థానికంగా తహసీల్దార్లు పరిష్కరించే పరిస్థితిలేదని పలువురు పేర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ఎఎస్‌ఓ సర్టిఫికెట్ వచ్చింది. గుడ్ గర్నెనెన్స్, పిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ ఇతర అంశాల్లో ఆ సర్టిఫికెట్ వచ్చింది. కలెక్టరేట్ వరకు పరిపాలనా విభాగం పనితీరు బేష్‌గానే ఉన్నా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ కార్యాలయాలంటేనే రైతులు ఈసడించుకుంటున్నారు. తహసీల్దార్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు భూ సమస్యల్ని పరిష్కరించే విషయంలో ధరణీ సాకు చూపుతున్నారు. ధరణీ పోర్టర్ వల్ల భూ సమస్యలు పెరిగాయి. వాటిని పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది ధరణీలో కొత్త కొత్త సమస్యల్ని సృష్టిస్తున్నారు. చనిపోయిన వారి పేరిట ఉన్న భూముల్ని వారసులకు పౌతీ చేయడంలో తిప్పలున్నాయి. అసైన్డ్ చేసిన పట్టా భూముల్ని నిషేదిత జాబితాల్లో చేర్చడం, ఒకరి భూమిని మరొకరి పేర పట్టా మార్పిడి చేయడం వంటి సమస్యల్ని ధరణీలో పరిష్కారం చేయడం వీలుకాదని తిప్పుకుంటున్నారు. మునిపల్లి మండలంలోని మగ్దుంపల్లికి చెందిన బేగరి సంగయ్యకు సర్వే నెంబర్ 108/31లో 2.08 ఎకరాల భూమి ఉంది. 2018లో సంగ య్య చనిపోయాడు. ఆయన పేరిట ఉన్న భూ మిని తమక పౌతీ చేయాలని అతని భార్య సంగమ్మ, నలుగురు కొడుకులు బాల య్య, చిన్న నర్సింహ్మ, పెద్ద నర్సింహ్మ, గైబయ్య తహశీల్దార్‌కు దరఖాస్తు చేశారు. బేగరి సంగయ్యకు పాత పాసుపుస్తకంలో 2.08 ఎకాలుంది. ఆయన చనిపోయాక ఆ భూమిని తమ పేరిట ఎక్కించాలని భార్య కొడు కులు తిరిగినప్పుడు ఆన్‌లైన్ రికార్డుల్లో చూడగా సంగయ్య పేరిట కేవలం 5 గుంటల భూమి మాత్రమే ఉంది. ధరణీ లో అట్టి భూమిని నమోదు చేయలేదు. అప్పటి వీఆర్ఎ, అధికారులు సంగయ్య పేరిట ఉన్న భూమిలోంచి 2.03 ఎకరాల్ని తొలగించారు. భార్య కూడా చనిపోయింది. దీంతో నలుగురు కొడుకులు ఏడాదిగా కలెక్టరేట్‌లో పిర్యాదు చేస్తున్నారు. సంగయ్య పేరిట ఉన్న భూమిని రికార్డుల్లో అతని పేరిట లేకుండా చేశారు. ప్రస్తుతం ఆ భూమి కోసం కొడుకులు అధికారులు చుట్టు తిరుగుతున్నా రు. ఆందోల్ మండలం తాలెల్మకు చెందిన రాజయ్యపేట గంగమ్మకు 468 సర్వే నెంబర్‌లో 2.27 ఎకరాల భూమి ఉంది. అందులోంచి నలుగురు బిడ్డల్లో ముగ్గురి పెళ్లిళ్ల కోసం 2 ఎకరాల్ని అమ్ముకుంది. ఆమే పేరిట 27 గుంటల భూమి ఉండాలి. ప్రస్తుతం ఆమె భూమిలోంచి 14 గుంటల భూమిని పక్క పట్టాదారుడైన లక్ష్మయ్య పేరిట ఎక్కించారు. నిరుపేద మహిళకు చెందిన భూమిని అధికారులు ఆమే ప్రమేయం లేకుం డానే ఇతరు పేర మార్పిడి చేశారు. దీన్ని సరిచేయమని కోరుతూ అధికారులు చుట్టు తిరుగుతుంటే ధరణీ పేరు చెప్పి పరిష్కరించట్లేదు. పటాన్‌చెరుకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన 1.5 ఎకరాల భూమిని తనకు తెల్వకుండానే మరొకరి పేర పట్టా చేశారు. శ్రీనివాస్ సంతకాలు, ఆధార్‌కార్డు లేకుండానే చిన్ననాటి పోటో పెట్టి భూమిని మార్పిడి చేశారు. కంది మండలంలోని ఎర్దనూరులో 70 మంది అసైన్డ్ చేసిన భూమిని ఓ మైనింగ్ కంపెనీకి కేటాయించారు. అసైన్డ్ చేసిన భూమిలో పొజిషన్‌లోలేకుంటే నోటీసులిచ్చి రద్దు చేసి మరొకరికి కేటాయించాల్సిన అధికారులు అవేవీ చేయలేదు. రైతుల వద్ద ధరణీ వచ్చాక జారీ చేయబడిన పట్టాదారు పుస్తకాలున్నాయి. మైనింగ్ వాళ్లకూ అదే భూమిని కేటాయించారు. సదాశివపేట మండలంలోని ఆత్మకూర్‌లో దళితుకు చెందిన అసైన్డ్ భూమిని వారసులకు పౌతీ చేయమంటే వీలుకాదన్నారు. అదే భూమిని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు కొనుగోలు చేసినట్లుగా రికార్డుల్లో నమోదు చేశారు. మునిపల్లి మండలంలోని కంకోల్‌కు చెందిన మడెప్పకు సర్వే నెంబర్ 80/అలో 1.06 ఎకరాలు, సర్వే నెంబర్ 121/ఆ2లో 1.37 ఎకరాలు, సర్వే నెంబర్ 121/ఈ2లో 1.27 ఎకరాలు కలిపి 4.30 ఎకరాల పట్టాభూమి ఉంది. పక్కనే యాదుల్లాకు ఉన్న 1.36 ఎకరాల్ని కూడా మడెప్ప పేరిట ఎక్కించారు. దాన్ని తొలగించాలని మడెప్ప దరఖాస్తు చేశారు. అధికారులు మాత్రం యాదుల్లా 1.36 ఎకరాలతో పాటు మడెప్పకు ఉన్న 121ఈ2 సర్వే నెంబర్‌లోని భూమిని కూడా యాదుల్లా అన్నదమ్ముల పేరిట ఎక్కించారు. తన భూమి తనకు ఎక్కించాలంటే ధరణీలో అవకాశంలేదంటున్నారు. ఇలా అనేక మంది రైతులు భూ సమస్యలతో ప్రజావాణిలో పిర్యాదులు చేస్తూ తిరుగుతున్నారు.



మా తండ్రి పేర ఉన్న భూమి మాగావాలి: నిరుపేదలు

మా తండ్రి పేర ఉన్న 2.08 ఎకరాల భూమిని మాకు ఇవ్వాలి. సర్వే నెంబర్ 108/31లో 2.08 ఎకరాల భూమి మా తండ్రి బేగరి సంగయ్య పేరిట పట్టా ఇచ్చారు. 1976 నుంచి మా కుటుంబం పొజీషన్‌లో ఉన్నాము. పట్టాదారు పాసుపుస్తకం ఇస్తామని చెప్పి సంతకాలు చేయించుకున్న అధికారులు మా తండ్రి పేరి ఉన్న భూమిని తొలగించారు. ఆన్‌లైన్‌లో 5 గుంటల భూమి మాత్రమే చూపుతుంది. నిరుపేదలమైన మా నలుగురు అన్నదమ్ములకు మా తండ్రి పేరిట ఉండబడిన 2.08 ఎకరాల్ని మాకు ఇవ్వాలి.

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారం: కలెక్టర్



నవతెలంగాణ-మెదక్
ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల్ని సత్వరమే పరిష్కానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వచ్చిన అర్జీదారుల నుంచి 29 దరఖాస్తుల్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిషాకరం కోసం ఇచ్చిన అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి వచ్చి చన పిర్యాదుదారులు కలెక్టర్‌కు సమస్యల్ని విన్నవించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి జాప్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 12 అర్జీలు, నీటిపారుదల, పంచాయతీ, ఉద్యానవన, మహిళశిశువికలాంగ సంక్షేమ, ఎస్సీ, గృహా నిర్మాణ, కార్మిక, విద్య, సివిల్ సప్లయి, మత్స్య, గిరిజన శాఖలకు సంబంధించిన 17 అర్జీలు వచ్చాయన్నారు. భూ సమస్యల డబుల్‌బెడ్‌బెడ్‌రూం, ఆసరా పింఛన్లు, ఉపాధి కల్పనకు రుణ మంజూరీ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగానికి సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించానలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఓ మహిపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ- కొండాపూర్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అక్కడక్కడా కట్టించిన కొద్దిపాటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉన్నవాళ్లకే కేటాయించారని విమర్శించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు స్థలాల కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. జిల్లాలో నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చేవరకు సీపీఎం ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే.రాజయ్య, నాయకులు బాబురావు, నర్సింహారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి కొడుకునే హత్య చేసిన తల్లి



నవ తెలంగాణ-జహీరాబాద్

తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి కొడుకునే హత్య చేసిన తల్లి ఉదంతం జహీరాబాద్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ తోట భూపతి తెలిపిన వివరాల ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని హెూతికేకు చెందిన యశోదబాయి బరూర్ ప్రేమ్‌దాస్‌తో వివాహేతర సంబంధం పెంటుకుంది. ఆమె కొడుకు అక్షయ్‌రాథోడ్(25)కు గత కొన్ని సంవత్సరాల క్రితం కర్నాటకలోని సుజాతతో వివాహం చేశారు. వివాహానంతరం సుఖంగా ఉంటున్న సుజాత, అక్షయ్‌రాథోడ్ దంపతులకు ఒక కుమారుడు జన్మించాడు. ఈ క్రమంలో యశోదబాయి తన కోడలుతో గొడవ పడింది. దీంతో ఆమె కోడలు తన పెట్టింటికి వెళ్లిపోయింది. మూడు రోజుల క్రితం అక్షయ్‌రాథోడ్ అత్త తదితరులు వచ్చి అతని ఆటోను లాక్కెళ్లారు. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని దీన్ని అదునుగా తీసుకుని యశోదబాయి తన ప్రియుడు ప్రేమదాస్‌తో కలిసి ఆదివారం రాత్రి ఇంట్లో కుమారుడు అక్షయ్‌రాథోడ్ మెడకు లుంగితో ఉరిబిగించి ఊపిరాడకుండా చేశారు. రోకలిబండతో కొట్టి అక్షయ్‌రాథోడ్‌ను హత్య చేశారు. ఈ హత్యను తన కోడలు సుజాత, ఆమె కుటుంబ సభ్యులపై నెట్టేందుకు యశోదబాయి కట్టుకథ అల్లారు. అనుమానం వచ్చిన పోలీసులు యశోదబాయి, ఆమె ప్రియుడు ప్రేమదాసులను విచారించగా చేసిన హత్యా నేరాన్ని అంగీకరించారు. సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చారు. అక్షయ్‌రాథోడ్ మృతదేహానికి పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసును ఛేదించిన ఎస్సై శ్రీకాంత్, సిబ్బందిని సీఐ అభినందించారు.

కన్న కొడుకునే హతమార్చిన తండ్రి



నవతెలంగాణ-వర్గల్

కన్న కొడుకునే హత్య చేసిన తండ్రి ఉదంతం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ నెల 15వ తేదీన గిర్మాపూర్ గ్రామంలో జాంగీర్(42) హత్యకు గురైన సంఘటన తెలిసిందే. ఈ హత్య కేసుపై పోలీసులు విచారణ చేయగా ఊహించని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ హత్య కేసులో జాంగిర్ తండ్రిని పోలీసులు విచారించారు. తానే హత్య చేశానని అంగీకరించాడు. హంతకుడు సాయి మల్లయ్యను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గిర్మాపూర్ గ్రామానికి చెందిన డ్యాగ సాయి మల్లయ్య కొడుకు జాంగీర్ తాగుడుకు బానిసయ్యాడు. ఏమీ పని చేయక ఊర్లో ఖాళీ సీసాలు ఏరుకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగుటకు అలవాటు పడ్డాడు. తాగినప్పుడల్లా ఇంటికి వచ్చి చిన్నచిన్న విషయాలకు పెద్ద గొడవ చేసేవాడు. చుట్టుపక్కల వాళ్లు వచ్చి అడిగితే వాళ్లను కుడా నానా భూతులు తిట్టేవాడు. తండ్రిని రెండుమూర్లు సార్లు చంపడానికి గొడ్డలి తెసుకొని మీదికి వచ్చాడు. జాంగీర్ బాధకు డ్యాగ సాయి మల్లయ్య ఇద్దరు చిన్న కొడుకులు రవి, సంతోష్ వేరే ఊర్లకు వెళ్లి బతుకుతున్నారు. తల్లి తండ్రులని చూడకుండా జాంగీర్ రోజు తిడుతూ, కొడుతూ నానా రకాల చిత్ర హింసలకు గురి చేస్తున్నాడు. అతని బాధల నుంచి ఎలాగైనా బయటపడాలని తండ్రి నిర్ణయించుకున్నాడు. ఈ నెల 15న మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతలో జాంగీర్ బాగా తాగి రూమ్‌కు వచ్చి స్పృహ లేకుండా పడుకున్నాడు. చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అక్కడే ఉన్న కట్టెతో మల్లయ్య ఎడమ పక్కన మేడల మీద, ముఖం మీద, భుజం మీద బలంగా కొట్టడంతో జాంగీర్ మృతి చెందాడు. పోలీసులను మోసం చేసి కేసు నుంచి తప్పించుకోడానికి... రోడ్ మీద నుంచి ఒక తెల్లకారు వెళ్తున్నది చూసి అందులోనే కొందరు వచ్చి తన దగ్గరకు వచ్చారని, తన కొడుకును చంపి రూంలో పెట్టి తాళం వేశారని, కూర ఉంది తిను అని చెప్పినారని కట్టు కథ అల్లుకొని అందరినీ నమ్మించాలని చూశాడు. సాక్ష్యాలు, ఆధారాలను సేకరించిన తరువాత మల్లయ్యను పోలీసులు విచారించగా సోమవారం నిజం ఒప్పుకున్నాడు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర

నవ తెలంగాణ-మెదక్‌టౌన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెదక్ కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మూడు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, జిల్లా కోశాధికారి నర్సమ్మ, సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆసిఫ్, శివకుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు బకాయిలు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 చెల్లించాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి



రూ.5.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. రాష్ట్ర సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తో పాటు గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకత్వం గత 12వ తేదీన పాలకుర్తిలో పాదయాత్ర ప్రారంభించి ఈ నెల 28 వరకు ఇందిరాపార్కు చేరుకొని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు లాలూ ప్రసాద్, పద్మారావు, ప్రవీణ్, లక్ష్మి, ప్రవీణ్, రమేష్, శకుంతల, రాములు, నర్సింగ్, బిక్షపతి, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్: పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జనగామ జిల్లా పాలకుర్తి నుంచి కొనసాగుతున్న పాదయాత్రకు సిద్దిపేటలో సంఘీభావం తెలిపారు. బీజేఆర్ చౌరస్తా నుంచి



కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ తెలంగాణలో సుమారు 40 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లై, కారోబార్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలే అన్నారు. వీరు నిరాదరణకు గురవుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, సింగిరెడ్డి చంద్రారెడ్డి, అమ్ముల బాల నర్స్, మామిడాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ నుంచి విముక్తి చేసేది వర్గ పోరాటాలే

- రెడ్‌బుక్ డే సందర్భంగా పుస్తకావిష్కరణ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజలను దోపిడీ నుంచి విముక్తి చేసేది వర్గ పోరాటాలే అని, భారత విప్లవ కెరటం భగత్ సింగ్ ఆశయాలను, జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఈ నెల 21న రెడ్ బుక్ డేను పురస్కరించుకొని సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచానికి అందించిన రోజు ఫిబ్రవరి 21 అని అన్నారు. 'ప్రపంచ రెడ్ బుక్ డే' ఉత్సాహంగా జరుగుతుందన్నారు. భారత విప్లవ కెరటం భగత్ సింగ్ గురించి నేటి యువతరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ఆశయాల కోసం నేటి తరం యువత పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ గొప్ప స్ఫూర్తి ప్రధాత అని తెలిపారు. జిల్లాలో రెడ్ బుక్ డే' సందర్భంగా భగత్ సింగ్ జీవిత చరిత్రపై వచ్చిన పుస్తకాన్ని అధ్యయనం చేయడానికి



విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామ్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సిద్దిపేట రూరల్ మండల కార్యదర్శి మావిడాల కనకయ్య, ఆఫీస్ కార్యదర్శి జాలిగపు శిరీష, పార్టీ నాయకులు కొండం సంజీవ్, కరోల నవీన్, వంగ రవీందర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదిర్‌ఖాన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

దొంగతనం నెపంతో పోలీసుల చిత్రహింసలతో లాకప్ డెత్‌కు గురైన మెదక్ పట్టణానికి చెందిన ఖాదిర్‌ఖాన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని బహుజన ముక్తి పార్టీ, దళిత బహుజన ఫ్రంట్, లంబాడి హక్కుల పోరాట సమితి, జాతీయ మాల మహానాడు సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం బీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అన్సారీ, ప్రకాశ్ రాథోడ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జాతీయ మాల మహానాడు నాయకులు కల్లూరి సంజీవ్, ప్రసాద్, ఇసాక్, ఎల్.హెచ్.పిఎస్ నాయకులు సురేష్, గోపాల్, మానవ హక్కుల వేదిక నాయకులు అహ్మద్ తదితరులు ఖాదిర్‌ఖాన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఖాదిర్‌ఖాన్ మృతికి గల కారణాలను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతుడు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఖాదిర్‌ఖాన్‌ను పోలీసులు దెబ్బలు కొట్టి చంపేశారని తెలిపారు. లక్ష్మణ్, శంకర్ మాట్లాడుతూ ఖాదీర్‌ఖాన్‌ను హైద్రాబాద్‌లో పట్టుకున్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు చిత్ర హింసలకు గురి చేసి హత్య చేశారని, పోలీసులపై హత్యా నేరం కింద కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులను సస్పెండ్‌తో సరి పెట్టకుండా సర్వీసు నుంచి తొలగించాలని కోరారు. ఐజీ విచారణ సంఘటన ఆధారంగా మరింత లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 లాకప్ డెత్ లు జరిగాయన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో సామాన్యులను చిత్ర హింసలకు గురి చేయడం తగదన్నారు. ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పర్చుకునే విధంగా పోలీసులకు తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. కరడు గట్టిన నేరస్తులను వదిలి దొంగతనాల పేరుతో దళితులు, గిరిజనులు, మైనారిటీలను లాకప్ డెత్‌లకు పాల్పడుతున్నారన్నారు. ఖాదిర్‌ఖాన్ కుటుంబాన్ని రాష్ట్ర హెూం మంత్రి, స్థాక ఎమ్మెల్యే, కలెక్టర్ పరమర్శించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘటనపై డీఎస్పీ సైదులుతో చర్చించారు. కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రాలు సమర్పించారు. పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబాన్ని అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్, సంతోష్, ప్రెమ్ సింగ్, రాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి రేణుక ఎల్లమ్మ జాతర

- అమ్మవారికి 72 బోనాలతో నైవేద్యం సమర్పణ
- రూ.25 లక్షలతో పాదాలు, ముక్కుపుడక, చెవులు తొడగింపు
- ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళసై



నవతెలంగాణ-పటాన్‌చెరు


ఈనెల 24 నుంచి 26 వరకు రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సాహాలు ఎంతో వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నందీశ్వర గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టంను సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో బీజేపీ నాయకులు రాజశేఖర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనం తరం నందీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణ శివారులో గల పాటి చౌరస్తాలో గ్రామ దేవతగా వెలిసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారు కొలిచిన వారికి కొంగుబంగారంగా విరజిల్లు తున్నదన్నారు. గత 100 ఏండ్లుగా తమ తాతల నుంచి ఎంతో వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈసారి ఉత్సవాల్లో భాగంగా లాటరీ పద్దతిలో 72 బోనాల తో పట్టణంలోని మహంకాళి ఆలయం నుంచి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరవుతున్న రాష్ట్ర గవర్నర్ తమిళసై చేతుల మీదుగా రూ.25 లక్షలతో చేయించిన 2 బంగారు పాదాలు, ముక్కుపుడక, చెవులను అమ్మవారికి తొడగించడం జరుగుతుందన్నారు. 26న అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర ఉత్సాహాలకు నియోజకవర్గ ప్రజలే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి లక్ష మంది వరకు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, విజయశాంతి ఈటల రాజేందర్, డీకే అరుణ, జితేందర్ రెడ్డి, రఘునందన్ రావు వస్తున్నట్టు తెలిపారు. అమ్మవారి ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కుల వివక్షతను ప్రోత్సహించొద్దు



నవతెలంగాణ - ఝరాసంగం

హిందూ దేవాలయాలలో కుల వివక్షతను ప్రోత్సహించరాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. సోమవారం మండలంలోని బర్దీపూర్‌లో దత్తగిరి మహారాజ్ శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోలేని వాళ్ల తన దృష్టిలో మనుషులే కాదన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, వైరాగశికామణి దత్తగిరి మహారాజ్, ఆశ్రమ పిఠాధిపతి సిద్దేశ్వర నంద స్వామి, క్రిష్ణ, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకట కాజా దర్గాలో ప్రముఖుల ప్రార్థనలు

నవతెలంగాణ-వట్‌పల్లి

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో రెండ్రోజులుగా వెంకట కాజా 37వ వార్షిక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అయితే రెండో రోజైన సోమవారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజా నర్సింహలు వేర్వేరుగా దర్గాను దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా మొదటిరోజునే ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దర్గా వద్దకు చేరుకొని గంద సమర్పణ చేపట్టారు. దామోద రాజనర్సింహ వెంట కాంగ్రెస్ నాయకులు ఉండగా.. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





ధీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. పటాన్‌చెరు మండలం పాశమైలారంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్, తెలంగాణ తల్లి విగ్రహాలను ఆదివారం రాత్రి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. 2 లక్షల 50 వేల రూపాయల సొంత నిధులతో ఎమ్మెల్యే శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారిశ్రామిక వాడలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, ఉపసర్పంచ్ కృష్ణ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చందు, వీరేశంగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



బండి సంజయ్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-సదాశివపేట



జహీరాబాద్ మండలంలోని బర్దిపూర్ ఆశ్రమంలో నిర్వహించే కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు సదాశివపేట పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు కల్లపల్లి శివరాజ్ పాటిల్ స్వాగతించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు. ఎన్ నరేందర్ రెడ్డి, కోవూరు సంగమేశ్వర,సారా కృష్ణ, నారాయణ.సిహెచ్ సత్యనారాయణ, విజయ్ కుమార్, వెంకటేశం, లక్ష్మణ్, అంబదాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురవకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని సంగారెడ్డి జిల్లా మనోవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ మధు మోహన్ సూచించారు. సోమవారం న్యాల్కల్ ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించి.. పదో తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయం లేకుండా ఎలా రాయాలో సూచించారు. కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. వైద్య సిబ్బంది గోపీ రాజ్, ఉపాధ్యాయులు సంగీత, వెంకట్ రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

'ఉచిత విద్య-ఉచిత వైద్యం' బీజేపీ లక్ష్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



'ఉచిత విద్య-ఉచిత వైద్యం' బీజేపీ లక్ష్యమని త్రీమెన్ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సంగారెడ్డి పట్టణం బైపాస్ రోడ్డులో గల బాలాజీ స్వీట్ హౌస్, నేతాజీ నగరంలలో, శక్తి కేంద్ర ఇంచార్జ్ ఈశ్వరి కోన, పోలీస్ శేకర్, శివాంగుల నాగరాజ్ ఆధ్వర్యంలో ప్రజా గోస-బీజేపీ బరోసా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. కోవూరి సంగమేశ్వర, జగిత్యాల ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్, కార్నర్ మీటింగ్ సంగారెడ్డి కో ఆర్డినేటర్ కొండాపురం జగన్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవిశంకర్, కార్నర్ మీటింగ్ సంగారెడ్డి టౌన్ కో అర్డినెట్ మాణిక్ రావు, సదానంద చారి, కౌన్సిలర్ నాయకోటి రమేష్ ఇతర, బూత్ అధ్యక్షులు శంకర్ గౌడ్, మురళీధర్ రెడ్డి, గోపాల్ గౌడ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

వీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు అందజేత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన యువకులకు వీవీఆర్ ఫౌండేషన్ సహకారంతో స్థానిక బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ఆదివారం వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికి ఎంతో అవసరమన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, సత్యనారాయణ, వెంకట్, వర్మ, భువనంద్, మల్లేష్, రాజశేఖర్, గణేష్, నవీన్ పాల్గొన్నారు.

జంగంపేటలో కంటి వెలుగు

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని జంగంపేట గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. దేశం మొత్తంలోనే అత్యద్భుత కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డుసభ్యులు దుర్గయ్య నర్సారెడ్డి పాల్గొన్నారు.

పీఓఎస్‌బీ మహా మేళా స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-సంగారెడ్డి

తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 24వ తేది వరకు పీఓఎస్‌బీ మహా మేళా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖ మండలాధికారి ఎస్‌విఎల్‌ఎన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా శాఖలో గల వివిధ పథకాలపై కేంద్ర ప్రభుత్వం భారీగా వడ్డీ రేట్లు పెంచిందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకులో కంటే పోస్ట్ ఆఫీసులో చిన్న మొత్తాల పొదుపు పథకాలపై అధిక వడ్డీ అదనంగా అందిస్తున్నారన్నారు. ప్రజలందరూ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. చిన్న మొత్తాల పొదుపు పథకాలలో కాల పరిమితి డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి అకౌంట్, సీనియర్ సిటిజన్ స్కీమ్, కిసాన్ వికాస్ పత్ర, మంత్లీ ఇన్కమ్ స్కీమ్ తదితరాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తించే ప్రభుత్వ బీమా పథకంలో తాజాగా పట్టభద్రులను అర్హులుగా చేర్చామన్నారు. దీంతో లక్షలాది మంది పట్టభద్రులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మాత్రమే వర్తించే గ్రామీణ తపాలా బీమా పథకం ప్రీమియం ఆన్లైన్లో చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు. వీటితో పాటు రూ. 396, రూ.258లకే ప్రమాద బీమా పథకాలు తపాలా శాఖ ద్వారా అందిస్తున్నారన్నారు. తపాలా శాఖ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎక్కువ సంఖ్యలో ఖాతాదారులు చేరేలా ఈనెల 20 నుండి 24వ తేది వరకు పీఓఎస్‌బీ మహా మేళా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని, మరిన్ని వివరాలకు దగ్గరలో గల పోస్ట్ ఆఫీసులో సంప్రదించాలన్నారు.



అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమాన హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-కల్హేర్

అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రల శివయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు సోమవారం నిజాంపేట్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. 1977 పి.ఓ.టి. చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి అసైన్డ్ దారులకే ఆ భూములపై సంపూర్ణహక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పంటలు సాగు చేసుకుంటూ కబ్జాలో ఉన్నవారి అసైన్డ్ భూములకు కూడా పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని రైతు సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున మండల, జిల్లా కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య ,జాయింట్ సెక్రెటరీ ఎస్ఎస్ డేవిడ్, ఎం.రాజ్ కుమార్, బాలకిషన్, బేగరి ఆనందం, జైలు కారంగుల మాణిక్యం, ఇతర గ్రామాల అసైన్డ్ భూములు కలిగిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరికి తెగులు.. రైతుకు దిగులు



- తెల్ల కొక్కెర సోకి పిడచపడుతున్న పైరు
- పురుగుల మందులకు పెరిగిన గిరాకీ
- కానరాని అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే వరి సాగుకు పుల్కల్ ఉమ్మడి మండలం ప్రసిద్ధి. ఈ ప్రాంతంలోని సుమారు పదిహేను గ్రామాల శివారును తాకుతూ సింగూరు మంజీరా నది ప్రవహిస్తున్నది. దీంతో ఇక్కడ భూములు వరి సాగుకు అనుకూలంగా ఉంటాయి. మంజీరా నీటి పైన, వ్యవసాయ బోరు బావుల పైన ఆధారపడి మొత్తం పుల్కల్ ఉమ్మడి మండలంలో 30 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. అనేక ఒడిదుడుకులను తట్టుకొని రైతులు వరి పంటను సాగు చేశారు. కానీ ఎదుగుతున్న పైరును చీడపీడలు పట్టిపీడిస్తున్నాయి. వాటి భారీ నుంచి పంటను రక్షించుకొనే క్రమంలో రైతులు వేలకు వేలు అప్పులు చేయాల్సి వస్తోంది. మండలంలో సుమారు 8000 ఎకరాల్లో సిగాపురుగు, ఆకుముడత రోగాలు సోకాయని అంచనా. అయితే రోగాల పట్ల ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ రైతుకు అండగా నిలవాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో కానరావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు లేకపోవడంతో రోగాల ఉధృతి క్రమంగా పెరుగుతోంది.

> 'పదిమందికి అన్నం పెట్టే రైతన్నకు నేడు భుక్తి కరువైంది. చేసిన కష్టానికి తగిన ఫలితం దొరక్కపోవడంతో రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పంట వేసిన నాటినుంచి చేతికి అందే వరకు ప్రతీదీ ప్రతికూల పరిస్థితే కావడంతో.. అన్నదాతలు అతలాకుతలం అవుతున్నారు. ఈ యాసంగి సీజన్‌లో రైతులు అధికంగా వరిసాగు చేశారు. అయితే మొగి పురుగు, తెల్లకొక్కర లాంటి రోగాలు వరిలో రోజురోజుకూ విజృంభిస్తున్నాయి. దీంతో అధిక శాతంలో పంటలన్నీ పిడచకడుతున్నాయి. ఎన్ని మందులు పిచికారి చేసినా.. పరిస్థితి మాత్రం అదుపులోకి రావట్లేదని వాపోతున్నారు. పెట్టుబడికి కోసం చేసిన అప్పులే కుప్పలుగా మారుతుంటే.. నేడు ఈ రోగాల నివారణ కోసం మందుల కోసం మరిన్ని అప్పులు చేయాల్సి వస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు కొందరు నకిలీ మందులను విక్రయిస్తుండడంతో.. వాటిని పిచికారీ చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోందని చెబుతున్నారు.'

నాసిరకం విత్తనాలతోనే ఈ పరిస్థితి..



-చైతన్య, మండల వ్యవసాయ అధికారి

ప్రభుత్వం సబ్సిడీపై అందించిన విత్తనాలు కాకుండా ప్రైవేటు వ్యాపారుల వద్ద తెచ్చిన విత్తనాలు నాసిరకంగా ఉండడంవల్లే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ముందైనా రైతులు తొందర పడకుండా ప్రభుత్వం అందించే నాణ్యత ఎరువులు, విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలి. ఇప్పటికే చాలా గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చాం. రైతులు అధిక ఎరువులను వాడడం వల్ల కూడా ఇలాంటి చీడపీడలు అధికమయ్యేందుకు ఆస్కారం ఉంది. వ్యాధుల నివారణకు లాప్టాన్ హైడ్రోక్లోరైడ్‌ను ఒక ఎకరాకు 8 కేజీల చొప్పున నీటిలో కలిపి పిచికారి చేయాలి. అనంతరం అమ్మోనియా ఎకరాకు రెండు సంచులు అంటే 90 కేజీల చొప్పున వేస్తే వరి కంకి గట్టిపడి అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఉంది. పొట్ట దశలో ఉన్నప్పుడు ఇతర ఎరువులు వాడితే మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అధికారుల సూచనల మేరకే మందులు పచికారి చేయాలి.

నారు నుంచే రోగాలు మొదలయ్యాయి..



-విజయ్ కుమార్, రైతు

ఈసారి యాసంగిలో నాకున్న రెండెకరాల పొలంలో వరి నాటు సాగు చేశాను. నాటు వేసే సమయానికి నారుమళ్లకే రోగం వచ్చింది. చీడపీడలు సోకి సగం నారు పాడయింది. ఉన్న కొద్దిపాటి నారుతో పొలం సాగు చేశాను. నాటేసి నెల గడుస్తున్నప్పటికీ.. ఎలా వేసిన నాటు అలానే ఉండిపోయింది. దీంతో మందుల దుకాణ యజమానులు చెప్పిన మందులను పలుమార్లు పిచికారి చేశాను. అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ఏనాడూ వ్యవసాయ అధికారులు వచ్చి మాకు సలహాలు ఇవ్వలేదు. పంట పొలాల గురించి రైతులు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వరు. కనీసం ఫోను కూడా ఎత్తరు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి 29 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 12 అర్జీలు రాగా, నీటిపారుదల, పంచాయితీ, ఉద్యాన, మహిళ శిశు వికలాంగుల సంక్షేమ, ఎస్సీ అభివృద్ధి, హౌసింగ్, కార్మిక, విద్య, సివిల్ సప్లై స్, మత్స్య, గిరిజన సంక్షేమ శాఖల కు సంబంధించి 17 అర్జీలు వచ్చాయి. భూ సమస్యల పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ, ఆసరా పింఛన్లు, స్వయం ఉపాధి కల్పనకు రుణం మంజూరీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి, తదితరాలపై అర్జీ దారులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నారాయణఖేడ్ సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని బొల్లారానికి చెందిన ఎస్సీ యువకులు సోమవారం ప్రజావాణిలో కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లారంలో గతంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను.. బస్తీ దవాఖానాగా మార్చడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అంతేకాకుండా కొత్తగా తలారి వాని బొందలో చెత్తా చెదారం వేసి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మున్సిపల్ అధికారులు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. తలారివాని బొందల గడ్డలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే.. అత్యవసర వాహనాలు రావడానికి, స్మశాన వాటికలోకి వెళ్లటానికి తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్‌కి సైతం వినతి పత్రం అందజేశామని, దయచేసి ఒక ఎకరం స్థలం కేటాయించి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. జీత య్య అమృత, మంజుల, దుర్గమ్మ, సంతోష్ పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

- కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు
- భారీగా తరలివచ్చిన మహిళలు

నవతెలంగాణ-ఝరాసంగం



మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పార్వతీ సమేత సంగమేశ్వర కళ్యాణం ఆలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సీబీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆలయ చైర్మెన్ నీలా వెంకటేశం గుప్తా స్వామివారికి భాజా భజంత్రీల మధ్య పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు హాజరై కళ్యాణాన్ని వీక్షించి కేతకీ వాసుని ఆశీస్సులు పొందారు. చూడముచ్చటగా అలంకరించిన పచ్చని తోరణాల మధ్య పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కన్నుల పండుగ్గా జరిగింది. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ.. వాయిద్యాలు అశేష భక్త జనాలు తిలకించుచుండగా అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజతో పాటు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు అర్చనలు ఎంతో కేతకి ఆలయం భక్తుల తో ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది. కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లు తున్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వరుని చూసేందుకు భక్తులు బారులు తీరారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అశేష భక్తజనంతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో మహిళా మణులు కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు హాజరయ్యారు. ఈ ఆలయ అర్చకులతో పాటు వేద బ్రాహ్మణుల మంత్ర చరణాల మధ్య కళ్యాణ మహోత్సవ ముహూర్త గడియల సమీపిస్తున్న కొద్దీ పార్వతి సంగమేశ్వర కళ్యాణం చూద్దామురారండి అనే భావనతో భక్తులు ఎందరో చూస్తుండగా కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేద బ్రాహ్మణులు ముగించారు. కల్యాణ మహోత్సవానికి హాజరైన వారందరికీ పార్వతి సంగమేశ్వర ఆశీస్సులతో పాటు పసుపు, కుంకుమ తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఆలయ ఈవో శశిధర్, ఎంపీడీవో సుజాత, ఎంపీటీసీ రజినీ ప్రియ సంతోష్ పాటిల్, సర్పంచ్ జగదీశ్వర్, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకాల్ సుభాష్, మహిళ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్య పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

రాంపూర్ తాండావాసులకు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు దేశ్ పాండే మాట్లాడుతూ.. ప్రజా గోష-బీజేపీ భరోసా యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. కొండాపూర్ మండలం రాంపూర్ తాండవాసులు నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలనికోరారు. లేని పక్షంలో తండావాసులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



మృతుని కుటుంబానికి పార్టీ బీమా డబ్బులు అందజేత

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని గుండ్లమచునూర్ గ్రామానికి చెందిన శనిగి అనిల్ అనే వ్యక్తి అరబిందో యూనిట్-9 పరిశ్రమలో పనిచేస్తున్నాడు. అయితే ఇటీవలే విధుల్లో భాగంగా ఉదయం షిఫ్ట్‌కు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతనికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో.. మృతుడి కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషనర్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సోమవారం రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేసినట్టు బీఆర్ఎస్ జిల్లా నాయకులు నర్సింగ్ రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ వెంకటరెడ్డి, నాయకుడు శంకర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముగిసిన ఎస్ఎఫ్ఐ పదో తరగతి టాలెంట్ టెస్ట్







నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ తెలిపారు. సోమవారం శ్రీ తేజ, రాయల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల విద్యాధికారి నర్సింలు, శ్రీ తేజ ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఈ టాలెంట్ టెస్ట్ పేపర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధికారి నర్సింలు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థులు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపైనే నిరంతరం పోరాటాలు చేస్తూనే మరోవైపు విద్యార్థులను చైతన్యవంతం చేసే విధంగా వాళ్లకు ఉపయోగపడే టాలెంట్ టెస్టులను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఐఐటి చుక్కారామయ్య తయారు చేసిన పేపర్ విద్యార్థులకు ఉపయోకరంగా ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న టాలెంట్‌ను వాళ్లలో భయాన్ని పోగొట్టడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పుండ్లిక్, పాండు, స్కూల్స్ టీచర్స్ సంతోష్, పాషా, వీరేశం,రోజా కళాశాలల లెక్చరర్స్ ఉన్నారు.

జోగిపేట : జోగిపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. సెంటర్లను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపైనే నిరంతరం పోరాటాలు చేస్తూనే.. మరోవైపు విద్యార్థులను చైతన్యవంతం చేసే విధంగా వాళ్లకు ఉపయోగపడే విధంగా టాలెంట్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు శైలేష్, కార్యదర్శి రేణు కుమార్, ఎస్ఎ ఫ్ఐ నాయకులు శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

జహీరాబాద్ : విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఎంఈఓ బసవరాజ్, డాక్టర్ శివబాబులు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు చేపట్టిన మోడల్ పరీక్షకు సంబంధించిన టెస్ట్ పేపర్‌ను ఎంఈఓ బసవరాజ్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు డాక్టర్ శివబాబు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకంగా ఉంటాయన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గాంధి మెమోరియల్ ప్రిన్సిపాల్ గౌతమ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాజేష్, నాయకులు చంద్రవర్ధన్, మల్లేష్, అతీక్ ఉన్నారు.

అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

అరులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంగారెడ్డి పట్టణంలో ఉన్న అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని.. లేకపోతే పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకుండా అధికార పార్టీ నాయకులకు మాత్రమే మంజూరు చేశారని ఆరోపించారు. ఇండ్లు లేని ఎంతోమంది పేదలు.. అటు కిరాయిలు కట్టలేక, ఇటు సరైన ఉపాధి దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 14 ఏళ్లుగా పేదలు నిరీక్షిస్తున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా అనేక సార్లు పోరాటాలు చేశామన్నారు. అందుకే పేదలు ఎర్రజెండాలు చేతగొని రాజీవ్ గృహకల్ప ఇండ్లలోకి వెళ్లి స్వాధీనం చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదల్ని గుర్తించి పెండింగ్లో ఉన్న రాజీవ్ గృహకల్ప ఇళ్లను పూర్తి చేసి అప్పగించాలన్నారు. రాజీవ్ గృహకల్ప పథకంలో వందలాది మంది నిరుపేదలు అప్పులు చేసి సొంత ఇల్లు వస్తుందనే ఆశతో రూ.49 వేలు చెల్లించారన్నారు. 14 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం డబ్బులు కట్టించుకుని పేదలకు ఇండ్లు ఇవ్వకుండానే వదిలేసిందన్నారు. సీపీఐ(ఎం) ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇండ్ల ఇళ్ల స్థలాల కోసం జరిగే పోరాటంలో పట్టణ పేదలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు రాములు, షబ్బీర్, రాము, మల్లమ్మ, సుల్తానా, రాజీవ్, బేగం తదితరులు పాల్గొన్నారు.



మెడికుందలో శివాజీ మరాఠ నూతన కార్యవర్గం ఎంపిక



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మెడికుంద గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా రెండేళ్లకొకసారి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా జరుగుతున్నది. దాంట్లో భాగంగానే 2023-24కు సంబంధించిన చత్రపతి శివాజీ మరాఠ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా బి యాదవరావు, మహిళా అధ్యక్షురాలుగా పి.సవితబాయ్, ఉపాధ్యక్షులుగా విష్ణు, ప్రధాన కార్యదర్శిగా హరిబారావు, కోశాధికారిగా బి.శ్రీనివాసులు ఎంపికయ్యారు.

అక్రమ కట్టడాలు కూల్చి వేసిన అధికారులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ముస్లిం మైనార్టీలకు చెందిన 531 సర్వే నెంబర్‌లో గల కబ్రస్తాన్ స్థలం కబ్జాకు గురైంది. కబ్జా చేసిన స్థలంలో కబ్జాదారులు రేకుల షెడ్డు దుకాణాలను నిర్మించారు. అయితే కబ్రస్తాన్ కబ్జాకు గురైన సంఘటన ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివకుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, తహసీల్దార్ ఆంజనేయులులకు ఫిర్యాదు చేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కబ్రస్తాన్ స్థలంలో ఉన్న రేకుల షెడ్ దుకాణాలను జెసీబీ సహాయంతో అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా కబ్జాలు చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత క్రీడల్లో రాణించాలి



శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

యువత క్రీడల్లో రాణించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త పేర్కొన్నారు. మండలంలోని పర్కిబండ, తుపాకులపల్లి గ్రామాలకు చెందిన యువతకు పబ్బ మహేష్‌గుప్త వాలీ బాల్ కిట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెరుగుతుందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొని మండలంతో పాటు జిల్లా స్థాయికి ఎదిగి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచ శ్రీరాంతో పాటు రెండు గ్రామాలకు చెందిన యువకులు పెత్త ఎత్తున పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని బద్దారం పెద్ద చెరువు సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పెద్దశంకరంపేట ఎస్సై బాలరాజు కథనం ప్రకారం బద్దారం గ్రామానికి చెందిన గోండ్ల కృష్ణ (40) ట్రాక్టర్‌పై పొలానికి వెళ్తుండగా పెద్ద చెరువు ఎక్కిస్తూ అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ నడిపిస్తున్న కృష్ణ ఒక్కసారిగా బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య భూమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నడవలేని వారికి చేయూతనిస్తున్న కృష్ణ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండలంలో నడవలేని స్థితిలో ఉన్న వారికి అండగా ఉంటానంటూ మాజీ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోదండ కృష్ణ గౌడ్ ముందుకు వచ్చి ఆదుకుంటున్నారు. మండల కేంద్రంలో సోమవారం తాటి ఎల్లయ్య భార్య గత కొన్ని రోజులుగా నడవలేని దీనస్థితిలో ఉండడాన్ని గమనించి నడవడానికి వాక్‌స్టాండ్‌ను అందజేశారు. గతంలో కూడా ఎందరో అభాగ్యులను చేరదీసి వాకర్లను అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ సబ్బండవర్గాలను ఏకతాటికి తెచ్చి తెలంగాణ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేశారు. తెలంగాణ సిద్ధించిన అనంతరం మొట్టమొదటగా మండల పార్టీ అధ్యక్షుడిగా ఉండి ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వెల్దుర్తికి తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



హాజరైన ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త కిషన్ రావు

నవతెలంగాణ-చేగుంట

ఇబ్రహీంపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశముఖ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోల్కొండ కిషన్ రావు దేశ్ ముఖ్ ఆలయ వార్షికోత్సవానికి విరాళాన్ని అందజేశారు. అనంతరం యాదవ సంఘ సభ్యులు కిషన్ రావు దేశముఖ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గ్రామ సర్పంచ్ దోరగొల్ల రాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గుర్రాల రాములు, మిర్జాపల్లి యాదయ్య యాదవ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరబాద్)

మనోహరాబాద్ మండల కేంద్రంలోని అవని గార్డెన్స్‌లో వెలసిన శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సత్యనారాయణ వ్రతాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ర్యాకల కృష్ణాగౌడ్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం రేణుకా ఎల్లమ్మ కళ్యాణం, మద్యాహ్నం లందకు పోవడం, పోట్నం కార్యక్రమాలతో పాటు మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు ఇమాంపురం శేఖర్‌గౌడ్, నాయకులు పొట్టోల్ల వెంకట్‌గౌడ్, బండి నరెందర్‌గౌడ్, ర్యాకల నర్సింగ్‌రావ్‌గౌడ్, టీఆర్ఎస్వీ నాయకులు మన్నె నాగరాజు, ర్యాకల నానిగౌడ్, అధిక సంఖ్యలో నాయకులు భక్తులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులకే ప్రాధాన్యం



వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర నాయకులు గట్టు రామచందర్‌రావు

నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులకే మంత్రి పదవులు ఇచ్చారని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు గట్టు రామచందర్‌రావు ఆరోపించారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో సోమవారం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. గౌరీ గారి ఆగమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రామచందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకుండా అడ్డుపడిన వారికే సీఎం కేసీఆర్ నేడు మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. గ్రామాల్లో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాలను ఆవిష్కరించి, కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కవిత, నీలం రమేశ్, మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


జర్నలిస్టుల ఇండ్ల స్థలాల మంజూరు ఎమ్మెల్యే ఆదేశం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల మంజూరు కోసం ఎమ్మెల్యే మదన్ రెడ్డి సోమవారం తహశీల్దార్ ఆంజనేయులుకు ఆదేశాలు జారీ చేశారు. నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డిని ఇండ్ల స్థలాల విషయమై స్థానిక జర్నలిస్టులు కలిసి ఇండ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్థానిక తహసీల్దార్ ఆంజనేయులును పిలిపించి నర్సాపూర్ పట్టణ పరిధిలోని 731 సర్వే నెంబర్‌లో ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనుల కోసం కేటాయించిన 35 ఎకరాలలో 2 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించాలని ఆదేశించారు. వెంటనే సర్వే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తహసీల్దార్ ఆంజనేయులుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక జర్నలిస్టులు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులు కే బిక్షపతి, జి బిక్షపతి, శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, షణ్ముఖ చారి, శ్రీనివాస్, శ్రీశైలం, సుధాకర్, రాజు గౌడ్, కిరణ్ భాస్కర్, ఖుద్రత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఖదీర్ కుటుంబసభ్యులకు ఎంపీపీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

పోలీసుల చిత్రహింసలకు గురై ఇటీవల మృతి చెందిన ఖదీర్ కుటుంబ సభ్యులకు ఎంపీపీ ఆర్థిక సహాయం అందజేశారు. మెదక్‌లో పోలీసుల చిత్రహింసలకు గురై ఇటీవల మృతి చెందిన ఖదీర్ కుటుంబసభ్యుల స్వగృహంలో సోమవారం ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం మానవతా దృక్పథంతో ఖదీర్ భార్య సిద్దేశ్వరికి రూ.11 వేల ఆర్థిక సాయం అందించారు.సీనియర్ కాంగ్రెస్ నేత ఆవుల గోపాల్ రెడ్డి, హవేలీ ఘనపురం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అక్బర్, కాంగ్రెస్ నేతలు షేక్ సల్మాన్, వార్డ్ మెంబర్ వడ్ల రాజు, గల్ రెడ్డి, వడ్ల కుమార్ యూత్ ప్రెసిడెంట్, ఘనపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీశైలం, పుర్కాన్, ఆమెర్, నసీర్ ఉన్నారు.

ఏడుపాయల్లో వైభవంగా రథోత్సవం











నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల్లో సోమవారం సాయంత్రం రథోత్సవం వైభవంగా కనుల పండువగా జరిగింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పాలక వర్గ చైర్మన్ బాలగౌడ్ , ఈఓ సార శ్రీనివాస్ రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆచారం ప్రకారం ఉదయం నాగ్సాన్ పల్లికి చెందిన సాయి రెడ్డి కుటుంబీ కులకు చైర్మెన్, ఈఓ, ఎస్సైలు బొట్టు అందించారు. సాయంత్రం రథం గోలి వద్ద, ఇనుప రథాన్ని మెరుపు కాగితాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలు, దేవుళ్ల చిత్ర పఠాలతో అలంకరించారు. ముదిరాజు కుటుంబీకులు దుర్గమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి, నైవేద్యం సమర్పించి, దుర్గమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని తీసుకొచ్చి రథంపై ఉంచారు. 18 మంది పని బాటల వారు, పట్టు పరిచి, దీపాలు వెలిగించి, మంత్రాలు పఠించి, గుమ్మడి కాయలు, కొబ్బరి కాయలు కొట్టారు. అధికారులు, భక్తులు దుర్గమ్మ తల్లికి జై అంటూ.. తాళ్లతో రథాన్ని లాగారు. రథం గోలి వద్ద నుంచి రాజ గోపురం వరకు రథోత్సవం కొనసాగింది. దారి పొడవునా బండ రాళ్ళ పైకి ఎక్కిన వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

మూడో రోజు భక్తుల సందడి

జాతర మూడో రోజు భక్తుల సందడి కొనసాగింది. వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన భక్తులు డప్పు చప్పుళ్ళ కనుగుణంగా నృత్యాలు చేస్తూ, బోనాలు తీసి, దుర్గమ్మ తల్లికి సమర్పించుకున్నారు. విందులు చేసుకొని ఆరగించారు. ఉదయం జిల్లా కలెక్టర్ రాజర్షిషా దుర్గమ్మను దర్శించుకొని, పూజలు చేశారు. అనంతరం జాతర ఏర్పాట్లు పర్య వేక్షించారు. మంజీర నదిలో నీట మునిగి, భక్తులు మరణించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంగంపేట పీఠాధిపతి మాధవనంద స్వామి దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రోటోకాల్ పాటించలేదని సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీ





నవతెలంగాణ-నిజాంపేట

నార్లపూర్ గ్రామంలో మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో నీటి విడుదల చేసిన కార్యక్రమంలో పోప్రోటోకాల్ పాటించలేదని నిరసన తెలుపుతూ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీ రాజిరెడ్డి బహిష్కరించారు. నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావు హాజరయ్యే కార్యక్రమానికి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఎంపీటీసీ రాజిరెడ్డి సర్వసభ్య సమావేశంలో ఎంపీపీని, అధికారులను నిలదీసి వారిపై మండిపడ్డారు. అధికారుల వైఖరిని నిరసిస్తూ సర్వసభ్య సమావేశం నుంచి వెళ్లిపోయి ద్వారం మధ్యలో కూర్చుని నిరసన తెలిపారు. ఈ విషయాన్ని త్వరలోనే మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీటీసీ రాజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ యాసంగిలో రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా 110 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. తహసీల్దార్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ పట్టాదార్ పాస్‌బుక్‌లో పేర్లు తప్పులు దొర్లితే ధరణి ద్వారా సరి చేసుకోవచ్చన్నారు. ఏపీఎం వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలో 573 మహిళా సంఘాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 181 సంఘాలకు రెండు కోట్లను అందించడం జరిగిందన్నారు. అనంతరం వెటర్నరీ, విద్యుత్, శ్రీనిధి, మిషన్ భగీరథ, శాఖల అధికారులు వారి వారి శాఖల వివరాలు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజేందర్, ధర్మారం డాక్టర్ హరిప్రియ, ఎంపీడీవో అసిస్టెంట్ వినయ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర సేనా రెడ్డి, కో ఆప్షన్ గౌస్, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, సర్పంచులు అనూష, నరసింహారెడ్డి, చంద్ర వర్దిని,బాల్ నరసవ్వ, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలస గొర్లకాపరి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట : బతుకుదెరువు కోసం వచ్చి గొర్రెలు మేపుతూ ప్రమాదవశాత్తూ నీటమునిగి గొర్ల కాపరి మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని మంజీరానదిలో సోమవారం చోటచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన గొర్ల నర్సింహులు (48) గొర్లు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు . ఈ క్రమంలో మేత కోసం తమ జీవాలను తీసుకుని ఈ నెల 18వ తేదిన మండల పరిధిలోని కొంపల్లి గ్రామ శివారుకు వచ్చాడు. ఆదివారం సాయంత్రం తమ జీవాలను మంజీరానది అవతలి వైపు దాటించాడు. కాపల కుక్కతో కలిసి నర్సింహులు నది దాటుతుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి పోయాడు. నర్సింహులు కనిపించక పోయే సరికి అక్కడే ఉన్న తోటి పశువుల కాపారులు చుట్టు పక్కల వెతికారు. అచూకీ లభించకపోవడంతో కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆదివారం రాత్రి కావడంతో సోమవారం నదిలో గాలిస్తుండగా మృతదేహం తేలియాడుతూ కనిపించింది . పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య కూతురు, ఇద్దరు కుమారులున్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాధవ నంద స్వామి



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గ మాతను రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి సోమవారం దర్శించుకున్నారు, ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్, ఈవో సారా శ్రీనివాస్, స్వామివారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కమీషన్ల కక్కుర్తి వల్లే నాసిరకం కాల్వ పనులు

- ఒక్క రోజుకే తెగిపోయిన రామాయంపేట కెనాల్ కాలువ
- పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు



నవతెలంగాణ-రామాయంపేట

మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మంత్రి హరీశ్‌రావులకు కాంట్రాక్టర్‌లు ఇచ్చే కమిషన్ల కక్కుర్తి వల్లే రామాయంపేట కెనాల్ కాలువ నాసిరకం పనులు జరిగాయని పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆరోపించారు. నీటి వరదకు తెగిపోయిన రామాయంపేట కెనాల్ కాలువను సోమవారం మండల పరిధిలోని రాలాపూర్ గ్రామం వద్ద చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించిన కాలువ రెండు గంటల వ్యవధిలోనే తెగిపోవటం చూస్తుంటే, పనులు పూర్తిగా నాసిరకంగా జరిగినట్టు తెలుస్తుందన్నారు. కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్‌లకు కక్కుర్తిపడి ఇలా నాసిరకం పనులకు జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సహరించారని ఆరోపించారు. కాలువ తెగిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు వెంటనే రూ.2 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ రెడ్డి, ఎంపీటీసీ నాగులు, నాయకులు అల్లాడి వెంకట్, వినోద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాల్వ పైసలు కల్వకుంట్ల పాలు

మ్యాడం బాలకృష్ణ



నవతెలంగాణ- నిజాంపేట

కాల్వ పైసలు కల్వకుంట్ల పాలయ్యాయని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. మండల పరిధిలోని నార్లాపూర్ బచ్చు రాజు పల్లి గ్రామాల గూండా పారుతున్న కొండపోచమ్మ సాగర్ కాలువ నీటిని ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభం చేసిన రెండు గంటల లోపే కాల్వ తెగిపోవడంతో, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మ్యాడం బాలకృష్ణ సోమవారం తెగిపోయిన కాల్వను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ కాల్వ నిధులు కల్వకుంట్ల కుటుంబం పాలైనాయని విమర్శించారు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే కాల్వ పనులు జరిగాయని ఎండాకాలంలోనే కాలువలు తెగిపోతే వర్షాకాలంలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సదరు కాంట్రాక్టర్‌పై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండ స్వామి స్వామి, నార్సింగి మండల ప్రెసిడెంట్ గోవర్దన్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, వెంకటేష్ గౌడ్ , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మహారుద్రహవనం



నవతెలంగాణ-చిన్నశంకంపేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో సోమవారం మహారుద్రాహణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిపారు. ఓం నమఃశివాయ శ్రీశ్రీశ్రీ కామేశ్వరీ సమేత శ్రీసంగమేశ్వర దేవస్థానం రుద్రారంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాల సంబారాలు జరిపారు. ఇందులో భాగంగా ఆలయంలో మహారుద్ర హవనకార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మంచాల లక్ష్మణ్ దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు సంద్రు మధు, రామన్నగారి పెద్దనర్సింలు, పుప్పాల ప్రణయ్, నల్ల రాజు, లక్ష్మీగారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్

పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హవేలీఘనాపూర్ మండలం షమ్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా నూతనంగా రూ.10 లక్షలతో నిర్మించిన మహిళ గ్రామైక్య సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ బిల్డింగ్‌లను మంజూరు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మంజూరు చేస్తున్నారన్నారు. మహిళలకు రుణాలు, గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా వాటర్ సప్లై చేస్తున్నారన్నారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. రాజరాజేశ్వరి ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. రాజరాజేశ్వరి ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, గ్రామ సర్పంచ్ నిజ్జని లింగం, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సర్పంచులు యామి రెడ్డి, శ్రీహరి, ఎంపీటీసీ రాజు, ఏఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, శమ్నాపూర్ ఉపసర్పంచ్ సుగుణమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు శివరాజు, నాయకులు సతీష్ రావు, నరేందర్ రెడ్డి, వెంకట్, రామ్ రెడ్డి, రవి, రాజయ్య, యాదవ్ రెడ్డి పాల్గొన్నారు.

26న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ సభ

జయప్రదం చేయాలని జిల్లా కురుమ సంఘం విజ్ఞప్తి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో ఈ నెల 26వ తేదిన జరిగే దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని జిల్లా కురుమ సంఘం నాయకులు కోరారు. డాక్టర్ శ్రీహరి అధ్యక్షతన సోమవారం గోకుల్ ఫంక్షన్ హాల్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ఠ, కురుమ సంఘం హాస్టల్ భవన్ భూమి పూజ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పుష్ప నాగేష్, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్‌లు హాజరయ్యారు. సమావేశంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చైతన్యం కావాలన్నారు. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యేలకు కురుమ కులం నుంచి అన్ని పార్టీలు టికెట్లు కేటాయించేందుకు వత్తిడి తేవాలని సమావేశం నిర్ణయించింది. దొడ్డి కొమురయ్య విగ్రహన్ని మంత్రి హరీశ్ రావు ఆవిష్కరణ చేస్తారన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో భాగయ్య, పైతర సాయి కుమార్, దాసుగారి కిస్టయ్య, మానయ్య, గడ్డమీది శ్రీకాంత్, ప్రవీణ్, దశరథ్, గోకుల్, కృష్ణ, భూమయ్య, నాగేష్, లాడే మల్లేశం, ప్రదీప్, సత్యం, సత్యం, జలందం, నారాయణ, నగేష్, కల్వగడ్డ మల్లన్న పాల్గొన్నారు.

మొక్కలు నాటిన జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-చేగుంట

జిల్లా విద్యాధికారి జన్మదిన వేడుకలు సందర్భంగా వల్లభపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేష్ హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు డీఈఓకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్ల లక్ష్మణ్, సమతలు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా భూముల వివరాలను సేకరించాలి

కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల వివరాలను సేకరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నర్సాపూర్ పట్టణంలో ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేస్తున్నట్లు తెలిసిందన్నారు నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే ఏ పార్టీ వారైనా సరే ఉపేక్షించేది లేదని. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా నిరుపేదలు కబ్జాలు ఉంటే వారిని గుర్తించి వెంటనే వారికి పట్టా సర్టిఫికెట్లు ఇప్పిస్తామని ఆయన అన్నారు. అయితే నర్సాపూర్ పట్టణంలోని కబ్రస్తాన్ స్థలాన్ని కొందరు కబ్జా చేశారని నర్సాపూర్‌కు చెందిన ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి అట్టి స్థలాన్ని కబ్జాదారుల నుంచి స్వాధీనపరచుకోవాలని అధికారులకు సూచించారు. దీంతో మైనార్టీలు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీ ముద్దీన్, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎస్సై శివ కుమార్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, నాయకులు శివకుమార్, హబీబ్ ఖాన్, పంబాల బిక్షపతి, సర్పంచ్ శ్రీరాములు, ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కంటి వెలుగు బృహత్తర కార్యక్రమమని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రామాయిపల్లి గ్రామంలో రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి లక్ష్యమని అందరి సంక్షేమం కోసం పాటుడుతూ బంగారు తెలంగాణ దిశగా సీఎం పాలన చేస్తున్నారన్నారు. మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ పొట్టోల్ల లతవెంకట్‌గౌడ్, గ్రామ సర్పంచ్ రావెల్లి పార్వతి మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ రతన్‌లాల్, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, నాయకులు బండి నరెందర్‌గౌడ్, సాయిరామ్‌గౌడ్, వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-మిరుదొడ్డి

గత మూడు నెల క్రితం భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బయట కుటుంబాలకు ప్రభుత్వం పరిహారాన్ని అందించడం ఎంతో సంతోషకరమని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు సోమవారం మీరు అక్బర్ పట భూంపల్లి మండలంలో ని మీరు దొడ్డి మల్లవ్వ, సిద్ధమైన సత్తవ్వ ,అల్వాల కన్నయ్య ,నూనె రాజయ్య ఒక్కొక్కరికి రూ.3200 రూపాయల చొప్పున మొత్తం రూ.12,800 పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మమత వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామరాజును అభినందించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా 18 అడుగుల చిత్రాన్ని గీసిన రామకోటి రామరాజును మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అభినందించారు. సోమవారం రామరాజు ఇంటికి వెళ్లి కేసీఆర్ చిత్రపటాన్ని ఆయన పరిశీలించి అభినందించారు. రామకోటి రామరాజును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అంబాదాసు, ప్రిన్సిపాల్ రహమత్, సామాజిక కార్యకర్త సాదిక్ పాషా, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని మడద గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్న వారికి గ్రామంలోనే వైద్య పరీక్షలు చేసేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీకురు రాజేశ్వరి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి వనిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ దేవాలయ అభివృద్ధికి రూ 4.50 కోట్లు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో పురాణ ఉమామహేశ్వర దేవాలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.4.50 కోట్లను మంజూరు చేశారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తెలిపారు. సోమవారం దేవాలయ పునర్నిర్మాణ పనులను, త్వరలోనే జరగబోయే ఉమామహేశ్వర కళ్యాణోత్సవంపై చర్చించేందుకు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామ ఉమామహేశ్వర దేవాలయం అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి రూ 4.50 కోట్లను మంజూరు చేశారన్నారు. ఈ నిధుల ద్వారా పనులు చివరి దశకు వచ్చాయన్నారు. వచ్చే నెలలో ప్రతిష్ట ఉంటుందని అదే సమయంలో ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. పున ప్రతిష్టకు భాగస్వామ్యంగా రూ 10.116లు దాతలు చెల్లించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వారు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూజారులు రాజు, నవీన్, నందిపంతులు, వాసు పంతులు, గ్రామ పెద్దలు శ్రీధర్ రావు, నర్సింగరావు, బాల్ కుమార్, తదితరులు గ్రామ పెద్దలు ఉన్నారు.

దోమల నివారణ మందు స్ప్రే యంత్రం అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దోమల నివారణ మందు పిచికారీ చేసే యంత్రాన్ని తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసినట్లు కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ చెప్పారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట ఎనిమిదో వార్డుకు చెందిన కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్ తన వార్డులో దోమల వృద్ధిని నివారించేందుకు రూ.20 వేల వ్యయంతో ఈ యంత్రాన్ని ప్రత్యేకంగా తయారు చేయించానన్నారు. ఈ యంత్రాన్ని మున్సిపల్ అధికారులకు సోమవారం అందజేసినట్లు ఆయన తెలిపారు. వార్డు ప్రజలు మురుగు కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో, తమ ఇంటి చుట్టుపక్కల చెత్తాచెదారాన్ని ఇతర వ్యర్థాలను పడవేయకుండా మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

పశువులకు గర్భకోశ వ్యాధిలపై సూచనలు



నవతెలంగాణ-తొగుట

పశువులకు గర్భకోశ వ్యాధుల సోకకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని పశు వైద్య అధికారి డాక్టర్ నిహారిక అన్నారు. సోమవారం మండలంలోని కాన్గల్ గ్రామంలో పశువులకు గర్భకోశ వైదులపై రైతులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు (ఆవులకు,గేదెలు) గర్భ కోశ వ్యాధులు సోకె అవకాశం ఉందని తెలిపారు. ఒక వేళ వ్యాధి బారిన పడిన నట్లైతే వెంటనే జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు.పశువులను నిర్ధారించి చికిత్స చేశామన్నారు.పశువుల పున ర్పత్తి పెంపుదల కోసం రైతులు తగు సూచనలు, సలహాలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమం లో సర్పంచ్ ప్రేమల చంద్ర రెడ్డి,డాక్టర్ సయ్యద్, శ్రీనివాస్,సిబ్బంది,రైతులు,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్ కులమత బేధాలకు అతీతంగా సేవలందించడం అభినందనీయమన వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ వనజ అన్నారు. స్నేహపూర్వక సందర్శన సందర్భంగా సోమవారం జోన చైర్మన్ చేతుల మీదుగా నిరుపేదలకు పంపు శ్రీనివాస్ సహకారంతో బియ్యము, ఎనర్జీ డ్రింక్స్, అరవపల్లి గౌరీ శంకర్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు అయిత శంకర్, చకిలం రవి, కొమరవెల్లి కల్పన, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, వాసవి క్లబ్స్ ప్రెసిడెంట్స్ చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, చుక్కారాపు శ్రీధర్, కోశాధికారులు బూరుగు వేణుగోపాల్, తిమిశెట్టి విజయలక్ష్మి, పిఆర్‌ఓలు అయిత శంకర్, మాంకాళ సుప్రియ, మంకాల సంతోష్, గట్టు రవి, చిరంజి రఘు, గందె శ్రీనివాస్ ,సాంబశివుడు పాల్గొన్నారు.

రైతు కళ్లల్లో ఆనందమే కేసీఆర్ లక్ష్యం

- గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు కళ్ళల్లో ఆనందమే సీఎం కేసీఆర్ లక్ష్యమని గజ్వేల్ ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ఊడేము కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం రైతులకు సాగునీరు అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లో రైతులు సాగు చేస్తున్న పంటలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతుల అవసరాల దృష్ట్యా కాళేశ్వరం, కొండపోచమ్మ సాగర్ మల్లన్న జలాశయం నుండి గజ్వేల్ ప్రాంతంలో చేబర్తి చెరువు నుండి ప్రారంభమై మర్కుక్, జగదేవపూర్, గజ్వేల్ మండలంలోని కొడకండ్ల బూరుగుపల్లి సింగాటం గ్రామాల మీదుగా కూడవెల్లికి చేరుకుంటుందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో మంత్రి హరీష్ రావు కీలకపాత్ర పోషించినట్లు ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు.

తడి చెత్తతో సేంద్రియ ఎరువులు

- కార్బన్ లైట్స్ పేరుతో మార్కెట్‌లో అందుబాటులోకి
- నేడు సిద్దిపేట బ్రాండ్ పేరుతో ఎరువుల పంపిణీ చేయనున్న మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

రైతులకు తక్కువ ధరతో సేంద్రియ ఎరువులను అందించాలని, ప్రజలు ఇచ్చే తడి చెత్తను కూడా వేస్ట్ చేయకుండా రైతులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎరువును తయారుచేసి అందజేయాలనే లక్ష్యంతో మంత్రి హరీశ్ రావు కృషి చేస్తున్నారు. సిద్దిపేట మున్సిపాలిటీలో సేకరించిన తడి చెత్త ద్వారా తయారైన నాణ్యమైన సేంద్రియ ఎరువును కార్బన్ లైట్స్ పేరుతో మార్కెట్లోకి రానుంది. తడి చెత్తతో తయారు అయిన ఎరువులు సిద్దిపేట బ్రాండ్‌తో బ్యాగ్‌లు ఏర్పాటు చేశారు. ఈ సేంద్రియ ఎరువులో సేంద్రియ కర్బనం అధికంగా ఉండి మామిడి, ఆయిల్ పామ్, వరి, కూరగాయలు వంటి అన్ని పంటలలో అధిక దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తులు పొందే అవకాశం ఉంది. దీనిని వాడడం వల్ల భూమిలో నీటిని నిలువచేసుకునే సామర్థ్యంతో పాటు, నేల ఆరోగ్యాన్ని కాపాడగలుగుతుంది. ముందుగా ఈ సేంద్రియ ఎరువును సిద్దిపేట నియోజకవర్గ రైతులకు అందించాలనే ఆలోచనతో కార్బన్ లైట్స్ పేరుతో మార్కెట్లోకి తీసుకొస్తు న్నారు. సిద్దిపేట ప్రజలు రోజు వేసే తడి చెత్తతో సేంద్రి య ఎరువులను తయారుచేసి తక్కువ ధరకు అందించడానికి మంత్రి ఏర్పాట్లను చేశారు. కేజీల సేంద్రియ ఎరువుకు రూ600 నిర్ణయించగా సిద్దిపేట రైతులకు రూ 300 కేఇచ్చేందుకు తయా రుదారులు నిర్ణయించారు. నేడు ఉదయం పత్తి మార్కెట్ యార్డ్‌లో రైతులకు అందుబాటులోకి అందించే విధంగా మంత్రి ప్రారంభించను న్నారు. తక్కువ ధరకు సేంద్రియ ఎరువులు వస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం

- మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ నిరంతరంగా పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గజ్వేల్ మండలంతో పాటు గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నంత పాఠశాల, డిగ్రీ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా హోదా అప్రెంటిస్ పిరియడ్, చైల్డ్ కేర్ సెలవులు, 5 స్పెషల్ సెలవులు, రెండు మోషన్ ఇంక్రిమెంట్లు పిఆర్సి సాధించిన ఘనత అని పీఆర్‌టీయూకు ఉందన్నారు. ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గం పీఆర్‌టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు వేమారెడ్డి, లింగం గౌడ్, వెంకట్ రాజ్, రామకృష్ణారెడ్డి, హనుమంత రెడ్డి, శంకర్, కనక రాములు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బాలచరణ్, శ్రీనివాసరావు, పోచ గౌడ్, సత్యనారాయణ, భాస్కర్, నాగరాజు, వెంకటేశం గౌడ్, వేణు తదితర ప్రధానోపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

కంటి వెలుగు బృహత్ర కార్యక్రమం



- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు బృహత్తర కార్యక్రమమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నిత్యం గ్రామాల్లో ఉంటూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి వైద్య సిబ్బంది ఎంతో కృషి చేస్తుందని వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో అందిస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ పంగా మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, ఎంపీటీసీ అనురాధ, ఉప సర్పంచ్ ఆరోగ్య కుమార్, పార్టీ అధ్యక్షులు మద్దూరి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొలిచేలిమి కుమార్, మండల బీఆర్ఎస్వీ అధ్యక్షులు పంగ మోహన్ బాబు, గ్రామ వార్డు సభ్యులు, కస్పారెడ్డి, బిక్షపతి, కనకయ్య, రాములు, గ్రామ యూత్ అధ్యక్షులు సాయి కృష్ణ, భాస్కర్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, రాములు, మల్లేష్, రాజు, కుమార్. నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం



నవతెలంగాణ-నంగునూరు

దళితలకు విద్యను దూరం చేసిన మతోన్మాద బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేల సంవత్సరాల క్రితం దళితులు చదువుకుంటుంటే ఓర్వకుండా చెవులలో సీసాలు పోసి, మమ్మల్ని విద్యకు దూరం చేసిన మతోన్మాద మనువాదమే మా ప్రథమ శత్రువు అన్నారు. మనువాదాన్ని ముందుకు తీసుకెళుతున్న బీజేపీపైనే మా పోరాటం కొనసాగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట తప్పి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కార్మిక, కర్షక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా చట్టాలు చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యాసంస్థలో రిజర్వేషన్ ఎత్తేసే కుట్రకు తెర లేపే విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లను తీసేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణ అంశంలో మమ్మల్ని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిత్యం దళితులపై దాడులు చేస్తూ మహిళలపై అత్యాచారాలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్, రిజర్వేషన్లను ఇవ్వకుండా తాత్సారం చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను నిరాధన గురి చేస్తోందన్నారు. బీజేపీకి ఓటుతోటే బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు చేర్యాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, గ్రామ అధ్యక్షులు దేవులపల్లి నాగరాజు, ఇప్పల రాజయ్య, పల్లాటి రాజు,దేవులపల్లి ప్రవీణ్, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో క్రిషిఫామ్స్ అధినేత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల మధ్య తన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎర్రవల్లి సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో క్రిషిఫామ్స్ చిట్నేని అమరసింహ 35వ జన్మదినం సందర్భంగా మొక్కలను నాటి, గ్రంథాలయాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రవల్లి పాఠశాలలో మౌలికసదుపాయాల కల్పన కోసం, విద్యార్థులకు వర్క్ బుక్, యూనిఫామ్స్, షూ, టై, బెల్టులు, విద్యావలంటీర్లకు వేతనాలు అందివ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసి ధన లక్ష్మీ కృష్ణ, నాయకులు తుమ్మల కనకయ్య, మొర్సు కర్ణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గీసు మల్లేశం, పరుశురాం,శ్రీశైలం యాదవ్,ఉపాధ్యాయులు కుమార్,విద్యార్థులు, తదితరులున్నారు

కనులపండువగా ఉమామహేశ్వర కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలో అంగడి కిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనులపండువగా సాగింది. ఈ కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మ కర్త కప్పర శైలజా మోహన్ రావు దంపతులు, అలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్త,సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్, ఎంపిటీసి గోలి నరేందర్,ప్రదాన అర్చకులు వెంకట నర్సింహ్మ శర్మ, సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని కళ్యాణానికి ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, ర్యాకల నర్సింలు అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రస్టు సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, అయల కమిటీ సభ్యులు లక్ష్మణ్,దుద్దెడ నర్సింలు గౌడ్, రాములు,మహేందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు ఎర్రబాగు ఆశోక్, మాదవి రాజిరెడ్డి,మంజుల శ్రీరాములు, మొండి బాగ్యబిక్షపతి, జవహర్ నగర్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్తా,పిఆర్టీయూ మర్కుక్ మండలాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, నాయకులు యాదవ రెడ్డి, మీసాల శ్రీనివాస్ రెడ్డి,యవసేన సభ్యులు మహిపాల్ రెడ్డి, అంజనేయులు, సుదర్శన్ గౌడ్,రాము గౌడ్,వెంకటేష్, నరసింహ చారి,శ్రీనివాస్,గడీల వెంకట్, తిరుపతి, రుక్మారెడ్డి,శ్రీదర్ రెడ్డి, నాగరాజ, తదితరులున్నారు.

దివ్యాంగులకు స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపట జిల్లాలో అర్హులైన దివ్యాంగులు స్వయంఉపాధి రుణాల కోసం ఈనెల 28లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వివరాలకు జిల్లా సంక్షేమాధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలో సంప్రదించాలని కోరారు.

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ గజ్జల సాయిలు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జల సాయిలు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్యలు కోరారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యతో ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆరోగ్యం పట్ల చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, సర్పంచ్ బాల్ నరసింహులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, ఐకెపి ఎపిఎం కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, సిసి వైకుంఠం వివో ఏ మహేష్, ఏఎన్ఎం పద్మ ఆశ వర్కర్లు బాలమణి, అంగన్వాడీ టీచర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని బెక్కల్ ప్రాథమిక కొన్నత పాఠశాలలో విద్యార్థులకు పదివేల విలువచేసే క్రీడా వస్తువులను అందించారు అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు తనవంతుగా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రూ.10 వేల విలువ చేసే క్రీడా వస్తువులను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, బైరాన్ పల్లి సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, ఉప సర్పంచ్ చొప్పరి బాలయ్య, నాయకులు దిలీప్, వెంకటేష్, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ లకావత్ మానస



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ తరాల లత మహేందర్, ఎంపీపీ మానసలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శారద తదితరులు పాల్గొన్నారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

ఖమ్మం జిల్లా నుంచి బదిలీపై వచ్చి సీఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డిని సోమవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ ఆడెపు నరేందర్,కొమురవెళ్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ పచ్చిమడ్ల సత్యనారాయణ గౌడ్, దేవస్థానం మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య,బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్ రావు, సహాయ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్,మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస,మాజీ ఉప సర్పంచ్ మంచాల కొండయ్య ఉన్నారు.

పెద్దలను జ్ఞాపకం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

పెద్దలను జ్ఞాపకం చేసుకోవడం మంచి సంప్రదాయమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లో పిడుచెడ్ రోడ్ మోర్ సూపర్ మార్కెట్‌లో సోమవారం అమావాస్య అన్నదానం మాజీ ఎంపీటీసీ అత్తెల్లి లక్ష్మయ్య అధ్వర్యంలో వారి మేనత్త స్వర్గీయ నర్సమ్మ జ్ఞాపకార్థం దాదాపు 300 మందికి అన్నదానం నిర్వహించారు. స్వర్గస్తులైన పెద్దలను నిత్యం జ్ఞాపకం చేసుకోవాలని అయన అన్నారు. అన్నదానం మహాదానమని ఆర్యవైశ్య సంఘం నాయకులు క్రమం తప్పకుండా ప్రతి నెల అమావాస్య అన్నదానం నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, సిద్ది బిక్షపతి, మరుమాముల ఓంకార్, తోట బిక్షపతి, శ్రీహరి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేష్, సంపత్, బిక్షపతి, బాలేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి



నవతెలంగాణ-జగదేవపూర్
కొండపోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ములుగు డివిషన్ ఆత్మకమిటి చైర్మెన్ గుండ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ రజిత రమేష్, కొండ పోచమ్మ డైరెక్టర్ కనకయ్యలు కోరారు. జగదేవపూర్ మండలం పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో గల శ్రీ కొండపోచమ్మ దేవస్థానం వద్ద సోమవారం వారు ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు కాల్వలను, రోడ్డుకు ఎరువైపుల గల పరిసరాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలను కలియతిరిగారు. పెండింగ్‌లో గాని నిర్మాణం లేని చోట గాని నూతన డ్రైనేజీకి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గుడి ముందు రోడ్డు పూర్తి చేయడం, డ్రైనేజీ నిర్మాణం, టాయిలెట్‌ల నిర్మాణానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి పనులు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఈగలు ,దోమలు లాంటి వాటి బెడద ఉండదు అని తెలిపారు. ఆలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అన్నారు. కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-కొండపాక
మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ. 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, స్థానిక సర్పంచ్ వాసరి లింగారావు పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ మంద ఐలయ్య, ఉప సర్పంచ్ కొమురయ్య పంచాయతీ కార్యదర్శి నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ్ర రవీందర్‌రావు, కోడెల రవి, రాజు, కనుక రావు, కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



డీపీఓ దేవకీదేవి
నవతెలంగాణ-కొండపాక
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి ప్రజలకు సూచించారు. కొండపాక మండలం, ఖమ్మం పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటిచూపు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. కొండపాక మండలంలో ఇప్పటివరకు 4200 మందికి పరీక్షలు పూర్తి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో , ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ ఓ వీర రాజు, సర్పంచ్ యాదవ్వ, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు జిర్ర రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల
వీరన్నపేట గ్రామ జెడ్పీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు లంబ మల్లయ్యను సోమవారం పాఠశాలలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లా దేవాలయాల సాహిత్య సాంస్కృతిక అంశాల సమగ్ర పరిశీలన అనే అంశంపై విశ్రాంత అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. వీరయ్య పర్యవేక్షణలో పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంచే డాక్టరేట్ ప్రకటించబడ్డ మల్లయ్యను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ బింగి శ్రీశైలం, ఉపాధ్యాయులు ఎం. పద్మపాశికంటి వెంకటరమణ, ఎం. ప్రభాకర్, ఎస్. నర్సింగరావు, బి. సంతోష్ కుమార్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి
నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కర్ర కిష్టారెడ్డి అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపి కిష్టారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన వెంట గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు మద్దికుంట ఉప్పల్ రెడ్డి, గోదాల భాస్కర్ రెడ్డి, యాదగిరి, కిష్టారెడ్డి, సత్తయ్య తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి
నవతెలంగాణ-వర్గల్
విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యపడుతుందని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డితో కలిసి వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు . రాష్ట్రంలో లక్షా 2 వేల మంది ఉపాధ్యాయులు ఉండగా, అందులో 75 వేల మంది పిఆర్టియు సభ్యత్వం కలిగి సంస్థకు అండగా నిలిచి ఆదరిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతున్న పిఆర్టియు సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు . పిఆర్టియు సంస్థ ఆరంభం నుంచి ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రతి జీవోను తెచ్చిన ఘనత తమకే దక్కుతుందని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను అధిగమించే సత్తా పిఆర్టియుకే ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ఆత్మగౌరవాన్ని కాపాడడంలో రాజీలేని పోరాటం చేస్తున్న ఘనత దక్కించుకున్నట్లు పేర్కొన్నారు . ముఖ్యంగా గత ఐదు దశాబ్దాలుగా ఉపాధ్యాయులతో మమేకమై పనిచేస్తున్న పిఆర్టియు పాలకుల మెడలు వంచి జీవోలు సాధిస్తూ ఉపాధ్యాయులకు చక్కటి సదుపాయం, మెరుగైన వసతులు కల్పించడంతోపాటు గ్రామీణ పాఠశాలలను అన్ని రకాలుగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. శ్రీ విద్యాధరి అమ్మవారి



ఆశీస్సులతో ఈనెల 23న నామినేషన్ వేయడంతో పాటు మార్చి 13న జరిగే ఎన్నికల్లో మంచి మెజారిటీతో విజయం సాధిస్తామనే ధీమాతో ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ వర్గల్ మండల శాఖ బాధ్యులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి , రాష్ట్ర , జిల్లా నేతలు నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి , వెంకటేశ్వర్లు , శ్రీధర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , నాగరాజు , అంజిరెడ్డి , మల్లికార్జున్ , రాజు , ఇంద్రసేనారెడ్డి , శ్రీనివాస్ పాల్గొన్నారు .

తిరిగి కలుపుతామడం రాజ్యాంగాన్ని అవమానించడమే



ఎంపీ,బీజేపీ రాష్ట్రాధ్యక్షుడి వాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు
ఉపాధిహామీ నిధులు తమవని బీజేపీ చెప్పడం సిగ్గుచేటు
మండలానికి ఒక్క రూపాయి మంజూరీ చేయని ఘనత ఎంపీదే
నవతెలంగాణ-బెజ్జంకి
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాల ఏర్పాటుచేసి, నూతన జోనల్ వ్యవస్థ మార్పు కోసం రాష్ట్రపతి ఆమోదముద్ర తెలిపినా మళ్లీ ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టేలా మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ఎంపీ, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వాఖ్యలను మండల బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీ నిర్మల నివాసం అవరణం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాట్లాడారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టడమే బీజేపీ విధానమన్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రూ.20 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మండలాభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఎంపీగా బండి సంజయ్ ఎన్నికైన నాటి నుంచి ఒక్క రూపాయి కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ నిధులను తమ నిధులని చెప్పుకుంటూ బీజేపీ నాయకులు పబ్బం గడుపుతున్నారని..మండలాన్ని తిరిగి కలుపుతామనడం రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. ఎంపీగా కనీసం రూ.50 వేలు కేటాయించలేదని బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్, సర్పంచ్ సంజీవ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దీటీ బాలనర్స్, నాయకుడు లక్ష్మన్, అనుబంధ కమిటీల నాయకులు మోహన్, కిష్టయ్య, సంతోష్, సుదర్శన్, శివ, మహేశ్,శంకర్,వీరయ్య పాల్గొన్నారు..

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు
స్వాతంత్ర సమరయోధుల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు బైరాన్ పల్లి స్వాతంత్ర సమరయోధులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు ఉమ్మడిగా గ్రామ కంఠంలోని సర్వేనెంబర్ 167 బి 10ఏ లో 8గుంటల భూమి పదేళ్ల క్రితం కొనుగోలు చేసినట్టు వారు తెలిపారు అట్టి భూమిని స్వాతంత్ర సమరయోధుల అధ్యక్షుడైన ఇమ్మడి ఆగం రెడ్డి పేరున పట్టాదారు పాస్ పుస్తకం చేయించినట్లు వారు తెలిపారు. ఈ భూమిని గ్రామానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు సమరయోధుల సంఘం తీర్మానం లేకుండానే అధ్యక్షున్ని ప్రలోభాలకు గురిచేసి అతని ద్వారా అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఇమ్మడి లక్ష్మారెడ్డి భార్య పద్మకు ఇటీవల అక్రమంగా విక్రయించినట్లు వారు తెలిపారు స్వాతంత్ర సమరయోధుల భూమిని స్వాతంత్ర సమరయోధుల సంఘం తీర్మానం లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని, తిరిగి స్వాతంత్ర



సమరయోధుల భూమిని స్వాతంత్రం సమరయోధుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్మా రాజమల్లయ్య , బైరాన్ పల్లి స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారు.

ప్రజల పాలిట శాపంగా మారిన ప్రభుత్వాలు

కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి
నవతెలంగాణ రాయపోల్
దేశంలో బీజేపీ పాలన, రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన ప్రజల పాలిటి శాపంగా మారాయని, ఈ రెండు పార్టీలను గద్దెదించి ఇంటికి సాగనంపితేనే ప్రజలకు విముక్తి అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రాయపోల్ మండలంలోని వీర నగర్, అంకిరెడ్డి పల్లి, ఎల్కల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకులు ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన నియంత పాలన తలపిస్తుందన్నారు. 24 గంటల కరెంటు వ్యవసాయానికి ఇస్తున్నామన్న ప్రభుత్వం ఎక్కడ ఇస్తున్నారు చూపించాలన్నారు. సమయపాలన లేకుండా త్రీఫేస్ కరెంటు ఇవ్వడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతాంగం ఉందన్నారు. గ్రామాలలో తిరుగుతుంటే ఎన్నో సమస్యలు కంటబడుతున్నాయని బంగారు తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నా



రు. ఎక్కడ చూసినా రోడ్లు మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయని అభివృద్ధి ఎక్కడ ఉందో చూపించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ప్రజల మధ్య తగాదాలు సృష్టించారని కాంగ్రెస్ పాలనలో సామాన్యులందరికీ సంక్షేమ పథకాలు అందాయని మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు కారాణాల శ్రీనివాస్, తప్పటి సుధాకర్, లాలు, యాద గౌడ్, కృష్ణ, గణేష్, దయాకర్, మల్లేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటితో హుస్నాబాద్ ప్రాంతం సస్యశ్యామలం

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం
హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్
నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో సస్యశ్యామలం అవుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సాగు నీటిపారుదల అధికారులు, ప్రజా ప్రతినిధులతో నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా 1 లక్ష 6 వేల ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 1 లక్ష 14 వేల ఎకరా ల ఆయకట్టు సాగవుతుందన్నారు. అసంపూర్తిగా మిగిలిన ఉన్న మిషన్ కాకతీయ పనులు త్వరగా పూర్తి చేయాలని



సూచించారు.ఎమ్మెల్యే సతీష్ కుమార్ రూ.12 లక్షల తన స్వంత ఖర్చులతో చిగురుమామిడి, సైదాపూర్ రైతులకు సాగునీరు అందించేందుకు కాలువ మరమ్మత్తు పనులు చేయించారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఈఈ రాములు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి బీల్ నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ, ఎస్ ఈ సుమతి దేవి, రమేష్, నారాయణ అధికారులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలకు నోటీస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆల్ఫోర్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి నోటీస్ అందజేసినట్లు ఎంఈఓ దేశి రెడ్డి తెలిపారు. నిబంధనలకు విరుద్ధముగా పాఠశాల నిర్వహణ, పాఠశాల యొక్క ఫ్లెక్సీ బ్యానర్స్, పాంప్లేట్స్ లాంటివి హంగు ఆర్భాటాలు ఏర్పాటు చేసి ప్రచారాలు చేయడంపై రెండు రోజులలో వివరణ ఇవ్వాలన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన అలకుంట కొమురయ్య అనారోగ్యం తో మృతి చెందాడు. మృతుని దహన సంస్కారాల కోసం మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి సర్పంచ్ బద్దిపడగ లలితలు రూ.20వేల ఆర్థిక సాయం అందించారు.

ప్రజావాణి గొప్ప కార్యక్రమం



నవ తెలంగాణ-కొండపాక

ప్రజావాణి గొప్ప కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జీదారులు తరలి వచ్చి అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు, వినతిపత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం సామాన్యులకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించుకొవడానికి చక్కని వేదిక అన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 48 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో డిఆర్ఓ లక్ష్మీకిరణ్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లేష్ యాదవ్ హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నిజాం రజాకార్ల పాలన సాగిస్తున్నారన్నారు రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి శశిధర్ రెడ్డి , జనగామ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్ , రేబర్తి వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ , బిజెపి మండల అధ్యక్షుడు నాలసాని భాస్కర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు యామా శ్రీకాంత్, నాయకులు ఉదయ రెడ్డి, పైసా బాలకృష్ణ, బొల్లు కృష్ణ, బొల్లు రాజు, గొడుగు ప్రశాంత్, చింతల రాజు, తదితరులు పాల్గొన్నారు.

అడ్డుఅదుపులేకుండా అక్రమ ఇసుక రవాణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి, గాగీల్లపూర్ గ్రామ శివారుయందున్న మోయతుమ్మెద వాగులో ఇసుక మాఫియదారులు ఇష్టారీతిన తవ్వకాలు జరుపుతూ రాత్రింబవళ్లు అడ్డుఅ దుపులేకుండా అక్రమ ఇసుక రవాణ చేస్తున్నారు.మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణ జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎస్ హెచ్ఓ దీర్ఘకాలిక సెలవుల్లో వేళ్లడం,తహసిల్దార్ రాత్రి సమయంలో స్వంత గృహా నికి వేళ్లుతుండడంతో ఇసుక అక్రమ రవాణపై అధికారుల పర్యవేక్షణ కరు వైందని.. అధికారుల ఆలసత్వాన్ని ఇసుక అక్రమ రవాణదారులు అసరాగా చేసుకుని ఇసుక వనరులను దోపిడి చేస్తూ ప్రభుత్వాదాయానికి గండి కొడు తున్నారని అయా గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వం వీడి అక్రమ ఇసుక రవాణపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాల్వల మట్టి వెంచర్లకు తరలింపు



నవతెలంగాణ-కొమురవెల్లి

తపస్ పల్లి రిజర్వాయర్ కింద కాలువల మట్టిని తవ్వి వెంచర్లకు కొంత మంది అక్రమార్కులు తరలిస్తున్నారు. ఐనాపూర్ లో రియాల్టర్లు జేసిబి, ట్రాక్టర్ల సాయంతో గత రెండు రోజులుగా వెంచర్లకు తరలిస్తువున్నారు. సంబంధిత అధికారులు స్పందించడం లేదు. కెనాల్ మట్టిని తవ్వాలంటే భూగర్భ గనులు, ఖనిజ నరుల శాఖ అధికారులనుండి తప్పకుండ అనుమతులు తీసుకోవాలి .ఎంత వరకు మట్టి అవసరం ఉంటుందో దానిని అధికారులు కొలతలు వేసి ఆమట్టికి సీనరేజి రూపంలో డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అడ్డు అదుపులేకుండా ఏలాంటి అనుమతి తీసుకోకుండ మట్టిని తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టిన అధికారుల స్పందన లేకపోవడంతో ఈ తతంగంలో ఏదో మతలబు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టితరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాత పద్ధతిలోనే ఇంటి పన్నులు వసూలు చేయాలి

- మార్చి 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా
- జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో పాత పద్ధతిలోనే ఇంటి పన్నులు వసూలు చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని వైశ్య భవన్‌లో సోమవారం జేఏసీ, అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల పట్టణ ప్రజల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పన్నులు పెంచాలే తప్ప ఇష్టా రాజ్యాంగ మున్సిపల్ లో తీర్మానాలు చేసి పెంచే నిర్ణయం చేయడం సబాబు కాదన్నారు. ఇప్పటికే పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు ఇంటి పన్నులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని పాత పద్ధతిలోనే పన్నులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ పై మార్చి 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ, అఖిలపక్షం, ఇంటి పన్ను బాధితుల సంఘం, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, అవుశర్ల యాదయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, ఎంఎస్పీ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దిపడగ నర్సింహారెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, వైశ్య సంఘం అధ్యక్షుడు నీల శివకుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, వైశ్య యువజన సంఘం అధ్యక్షులు అయిత సంపత్, జేఏసీ నాయకులు బండి సుదర్శన్, పిల్లి జాస్వ, రాళ్లబండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, పుల్లని వేణు, నంగి తిరుపతి, మేర్గోజు సత్యనారాయణ, దొడ్డెని రాజీరెడ్డి, భవణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధమైన కుటుంబానికి ప్రభుత్వం భరోసా



నవతెలంగాణ-రాయికోడ్

మండలంలోని కర్చల్ గ్రామానికి చెందిన ఈడిగి నిర్మలమ్మ ఇల్లు శనివారం రాత్రి విద్యుద్ఘాతంతో దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి నిర్మలమ్మ కుటుంబానికి భరోసా కల్పించాలని.. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆదేశించారు. దీంతో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సోమవారం దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రూ.3 లక్షలతో ఇల్లు మంజూరీ చేసినట్టు తెలిపారు. బీసీ కార్పొరేషన్ నుంచి ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీ స్కీంలు మంజూరు చేసినా అవకాశం కల్పిస్తామన్నారు. తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే అందజేసిన రూ.15వేల నగదు, నిత్యవసర సరుకులను నిర్మలమ్మకు అందజేశారు. అంతకు ముందు జహీరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, తహశీల్దార్ ప్రభులు ఆర్ఐ ప్రభాకర్, స్థానిక సర్పంచ్ కాపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంప చంద్ర శేఖర్, గ్రామ ప్రజలతో లతో కలిసి విచా రణ చేపట్టారు. కుటుంబ సభ్యులు తెలిపిన ఆస్తి నష్టం విలువను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, బస్వరాజ్ పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్, సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్, ఏఎంసి వైస్ చైర్మన్ మారుతి, ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, వరం ఉపాధ్యక్షుడు తుకారం స్థానిక గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన మండల వైద్యాధికారి



నవతెలంగాణ-కల్హేర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంలాంటిదని సిర్గాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం సిర్గాపూర్ మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కడ్పల్ గ్రామంలో మొదటిరోజు జరిగిన కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం రిజిస్ట్రేషన్ విధానాన్ని.. అయ్యార్ మిషన్‌తో కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాటాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో సంపూర్ణ అంధత్వ నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించింద`న్నారు. 18 ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, అర్థమార్టిస్ట్ సరిత, ఎంపిహెచ్ఏ మెయిల్ తారా సింగ్, రామ్‌చందర్, ఏఎన్ఎంలు స్వరూప, కృష్ణవేణి, పిహెచ్‌సి డీఈఓ మీనా, క్యాంపు డీఈవో ప్రవీణ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.4.15 కోట్లతో బీసీ స్టడీ సర్కిల్ శాశ్వత భవనం

నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌కు మంత్రి హరీశ్‌రావు కృషితో శాశ్వత భవన నిర్మాణానికి రూ.4.15 కోట్ల నిధులు ఇటీవలే మంజూరు కాగా మంగళవారం మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పేద నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఒక వైపు ఉద్యోగాల నోటిఫికేషన్‌లు వేస్తూ..మరో వైపు ఉచితంగా శిక్షణ ఇస్తున్నది. ఆ దిశగా మంత్రి హరీష్ రావు కృషితో సిద్దిపేటలో రెండు స్టడీ సర్కిల్‌లు, బీసీ, ఎస్‌సీ స్టడీ సర్కిల్ లు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి జిల్లాలోనే స్టడీ సర్కిల్ మంజూరు అయినా జిల్లా సిద్దిపేట. ఒకప్పుడు పోటీ పరీక్షలకు శిక్షణ పొందాలి అంటే హైదరాబాద్ వరంగల్, కరీంనగర్ లాంటి ప్రాంతాలకు డబ్బులు చెల్లించి శిక్షణ పొందే వారు. గత 8 ఏళ్లుగా సిద్దిపేటలో పేద విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇస్తూ, భోజనం పెడుతూ, స్టడీ మెటీరియల్ ఇస్తూ నిరుద్యోగ యువతీ, యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపారు.

ప్రస్తుతం తాత్కాలిక భవనంలో శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. శాశ్వత భవన నిర్మణానికి రూ.4 కోట్ల నిధులు మాంజూరు కాగా, సిద్దిపేట బీసీ సమీకృత వసతి గృహం పక్క శాశ్వత భవనం నిర్మాణం కానుంది. మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేయనున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

200 మీటర్ల సీసీరోడ్డు పనులను సర్పంచ్ మిర్లపల్లి స్వాతి మధుసూదన్‌రెడ్డి సోమవారం మండల పరిధిలోని బహిలింపూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు బబ్బురి శేఖర్ కనకయ్య కృష్ణారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి కుటుంబాన్ని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎంపీపీ గజ్జల సాయిలు సోమవారం పరామర్శించారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన పెద్ద లింగన్న గారి రాజయ్య గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. టీఆర్ఎస్ జిల్లా నాయకులు సూకూరు లింగం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాలరాజు, సిద్ది భూపతి గౌడ్, ప్రతాప్ కంది బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన నల్లగట్టె బాలయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం నల్ల పోచమ్మ టైల్స్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మృతుని కుటుంబానికి సహాయంగా 50 కిలోల బియ్యం అందించారు. అధ్యక్షుడు నెల్లుట్ల శంకర్, ఉపాధ్యక్షులు నెల్లుట్ల శ్రీకాంత్, కోశాధికారి భీమరి కనకరాజు, ప్రధాన కార్యదర్శి సొప్పరి కిరణ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులోని పల్లె ప్రగతి పనులను, నర్సరీ, పార్క్, డంప్ షెడ్, హాస్పిటల్ లోని రికార్డ్ లను ట్రైనీ కలెక్టర్, నంగునూరు ఇంచార్జి ఎంపీడీవో ఫైజా అహ్మద్ సోమవారం పరిశీలించారు. ప్రతి పనిని గురించి పంచాయతీ కార్యదర్శి ఇంచార్జి ఎంపీడీవోను ట్రైనీ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీటీసీ చౌడుచర్ల జైపాల్ రెడ్డి, ఇంచార్జి యంపీడీఓ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పాల్గొన్నారు.

రోడ్డుపై నిత్యం ప్రమాదాలు

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట- హన్మ కొండ రహదారి నిర్మాణం పేరుతో సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నవి తదితర బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం నంగునూరు మండలం లోని పాలమాకుల శివారులో రోడ్డుపై కల్వర్టు నిర్మించేందుకు పనులు చేపట్టారు. ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో సిద్దిపేటకు బైక్‌పై వెళ్తున్న ప్రయాణికులు కల్వర్టులో పడిపోయారు. ఉదయం పూట నంగునూరు నుండి సిద్దపేటకు వెళ్తున్న బోయిన నరేష్ కల్వర్టు లో బైక్‌తో సహా పడి పోయాడు. అంతకముందే అదే కల్వర్టులో మిట్టపల్లికి చెందిన మరో వ్యక్తి బైక్ తో సహా పడి పోయాడు. 108లో ఇరువురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. కల్వర్టు పనుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై గుంతలో పడి ఇరువురికి గాయాలు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామ శివారులో పెద్దమ్మ గుడి వద్ద రోడ్డు నిర్మాణంలో భాగంగా ఏజీ కన్స్ట్రక్షన్స్ జరుగుతున్న పనులలో ఎలాంటి సిగ్నల్ లేకుండా, నిర్లక్ష్యంగా గుంత తీయడంతో అందులో పడి ఇద్దరికీ గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. నంగునూరు చెందిన బోయిని నరేష్ తన ప్లాటినం బైక్ పై సిద్దిపేటకు వెళుతుండగా గుంతలో పడి గాయాలకు గురయ్యారు.ఇతని కంటే ముందే మిట్టపల్లికి చెందిన పొన్నాల మల్లేశం తన బైక్ తో అదే గుంతలో పడి గాయాలకు



లోనయ్యారు. బాధితుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఏజీ కన్స్ట్రక్షన్ సుమన్ బర్వాపై కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డి తెలిపారు.